neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03 బుధవారం 08 - ఏప్రిల్ - 2026

## బిజెపి నాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు బదరాల ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులను రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పరామర్శించారు. ఇటీవల ఉమామహేశ్వరరావు తండ్రి సత్యనారాయణ మృతి చెందారు. నాయకులతో కలిసి వేములూరు గ్రామంలో ఉమామహేశ్వరరావు ఇంటికి వచ్చారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తూర్పుగోదావరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర బీవీ ముత్యాలరావు నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు



## మురుగన్ వేలు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ నుండి తెలంగాణ జాగృతి పార్టీలో చేరిక..

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ కు చెందిన మురుగన్ వేలు బృందం తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు కొల్లూరు కుమార్ కుర్మ ఆధ్వర్యంలో పాపిరెడ్డి కాలనీ నుండి సుమారు 50 మంది ప్రజలు మంగళవారం రోజు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతి పార్టీలోకిఆహ్వానించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. కొల్లూరు కుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీ నుండి మురుగన్ వేలు వారి బృందం ఇంతమంది తెలంగాణ జాగృతి పార్టీలో చేరడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. పార్టీలో చేరిన కుటుంబానికి అండగా నేను ఉంటానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. పార్టీలో కష్టపడ్డ వారిని తాను ఎన్నడు మరువనని తెలంగాణ జాగృతి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కుమార్ కుర్మ, మురుగన్ వేలు, వాణి, సత్యమ్మ, పద్మ, కిట్టు, నీలిమ, సుమిత్ర, అనూష, సాయి కృష్ణ, మహేశ్వరి, భవ్యశ్రీ, జయమ్మ, గౌరమ్మ, సిద్ధు, అరవింద్, నరేష్, అనిల్, శ్రీనివాస్, రుకమ్మ, చంద్రయ్య, లచమ్మ, గోదావరి, చిత్ర, ఈశ్వరమ్మ, లక్ష్మీ, సువర్ణ, కళావతి, యాదమ్మ తదితరులు తెలంగాణ జాగృతి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



## సైబర్ వారియర్ కృషి.. బాధితుడికి చేరిన నగదు!

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో సైబర్ బాధితుడికి న్యాయం జరిగింది. ఆన్‌లైన్ మోసంలో రూ. 84 వేలు పోగొట్టుకున్న షేక్ కుతుబుద్దీన్ బాబాకు, హోల్డ్‌లో ఉన్న రూ. 8,000లను పోలీసులు తిరిగి అందజేశారు. సైబర్ వారియర్ పిసి నాగరాజు కేసును పర్యవేక్షించి నగదు రికవరీలో కీలక పాత్ర పోషించారు. బాధితులకు తక్షణ సహాయం అందించడంలో నేలకొండపల్లి పోలీసులు చూపిస్తున్న చొరవను పలువురు అభినందిస్తున్నారు...



# మెగా ప్రాజెక్ట్ కు ఇది శ్రీకారం

- మెరిసిపోనుంది గాజులరామారం
- గాజులరామారం లో 100 ఎకరాల విస్తీర్ణంలో కొత్త మెగా బస్ టెర్మినల్
- మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎం జి బి ఎస్ )తరహాలో నిర్మాణం
- ఈ ప్రణాళికలో 20 ఎకరాల సిటీ టెర్మినల్ కు,10 ఎకరాల ఈవీ (ఈ వి ) డిపో కు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ కు మాస్టర్ ప్లాన్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జీడిమెట్లలో పరిధిలో ని గాజులరామారం లో 100 ఎకరాల విస్తీర్ణంలో కొత్త మెగా బస్ టెర్మినల్ నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ప్రాజెక్ట్ మహాత్మా గాంధీ బస్ స్టేషన్ తరహాలో రూపొందించబడుతుంది. ఈ ప్రణాళికలో 20 ఎకరాల సిటీ టెర్మినల్ మరియు 10 ఎకరాల ఈవీ (ఈ వి )డిపో కూడా ఉన్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ మాస్టర్ ప్లాన్లో భాగంగా ప్రతిపాదించారు. గాజులరామారంలో ఎంజీబీఎస్ స్థాయిలో అంతర్రాష్ట్ర టెర్మినల్, సిటీబస్సుల కోసం సిటీ టెర్మినల్, ఎలక్ట్రిక్ బస్సుల కోసం డిపో, భారీ చార్జింగ్ స్టేషన్ లను ప్రభుత్వం నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది.జీడిమెట్ల ప్రాంతంలో నిర్మాణానికి కసరత్తుశరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్లో ఆర్టీసీమరో భారీ బస్ టెర్మినల్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. నగరంలో ప్రధాన బస్ టెర్మినల్గా ఉన్న మహాత్మాగాంధీ బస్టాండ్ (ఎంజీబీఎస్) స్థాయిలో దీనిని నిర్మించే యోచనలో ఉంది. అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులకు ఒక టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్, ఎలక్ట్రిక్ బస్సుల కోసం బస్ డిపో, బ్యాటరీ బస్సుల కోసం భారీ చార్జింగ్ సెంటర్.. ఇలా సమీకృత కేంద్రంగా ఇది రూపొందనుంది. దీని నిర్మాణానికి జీడిమెట్ల ప్రాంతంలో ప్రభుత్వం 100 ఎకరాల భూమిని కేటాయించింది. దశలవారీగా దీనిని అభివృద్ధి చేసే దిశగా ఆర్టీసీ సమాయత్తమవుతోంది.



## వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యాసంగి (రబీ) 2025-26 ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరా సంస్థ ఆధ్వర్యంలో సన్నాహక మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ వరి ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను నిర్దేశించడం జరిగిందని అదే విధంగా సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.వేసవిని దృష్టిలో పెట్టుకొని టెంట్లు, త్రాగు నీరు సమకూర్చాలని ఆయన తెలిపారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో విద్యుత్తు సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం 17 శాతం కంటే తక్కువ తేమ ఉన్న రైతులకు టోకెన్ లు ఇచ్చి ధాన్యాన్ని సేకరించాలని కలెక్టర్ తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు, తూకం, తేమ, తూర్పార యంత్రాలు, గోనె సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.దొడ్డు, సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించే విధంగా ప్రత్యేకంగా ఫ్లెక్సీలు ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.దొడ్డు, సన్నరకం ధాన్యాన్ని తరలించేందుకు ప్రత్యేక వాహనాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.ఏవైనా పిర్యాదులు స్వీకరించే విదంగా హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్డీఓ శ్రీనివాస్, డిఎంసిఎస్ మోహన్ కృష్ణ, డిసిఎస్ఓ సుదర్శన్, డిసిఎస్ఓ నాగార్జున, డిఏఓ రాజా రత్నం, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ శ్యామ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ రియాజ్, అదనపు డీఆర్డిఓ నర్సింలు, డిపిఎం కొమురయ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



## న్యాయం చేయమంటే దాడులు చేస్తున్నారు..

### సరిహద్దు రైతులు, పెద్దమనుషులు దౌర్జన్యం..

### పంచాయతీకి అని పిలిచి దాడి చేశారు

### బాధితుడు నెల్లూరి రామ కృష్ణ ఆవేదన




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 7 :**

నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామానికి చెందిన నెల్లూరీ రామకృష్ణ - వాణి దంపతులకు సంబంధించి రాజేశ్వరపురం రెవిన్యూ గ్రామంలో 346 సర్వే నంబర్ నందు 5 ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమి కలదు. ఇఖ్వ: 30/12/2025న ఎడి ఖమ్మం 346, 347, 378, 379 సర్వే నెంబర్లకు సంబంధించి సర్వే నిర్వహించి ఉమ్మడి సరిహద్దు రాయినీ సర్వే ద్వారా పాతించారు. మరుసటి రోజు అనగా 31/12/2025న పై సర్వే నంబర్లలో గల 378, 379 సర్వే నెంబర్లకు చెందిన రైతులు సర్వే చేసి పాతిన ఉమ్మడి సరిహద్దు రాయిని అక్రమంగా తొలగించారు. దీనిపైన నేను అనగా నెల్లూరి వాణి ఈ సమస్యపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు అక్రమంగా రాయి పీకిన నలుగురిపై ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపైన పోలీసులు విచారణ చేసి ది. 26/03/2026న ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేశారు. అక్రమంగా పీకిన సరిహద్దు రాయిని మళ్లీ ఏర్పాటు చేయించాల్సిందిగా పోలీసు వారిని కోరగా పోలీస్ శాఖకు సంబంధం లేదు రెవిన్యూ వారిని సంప్రదించాలని సూచించారు. 06.04.3026 రోజున నేలకొండపల్లి ఎస్సై సంతోష్ మా సరిహద్దు రాయి సమస్యను పరిష్కరిస్తానని తెలిపి చేను వద్దకు ఇద్దరు పెద్దమనుషులను తీసుకొని రమ్మన్నారు. అక్కడకు వెళ్లిన తర్వాత ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వేకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలానికి చెందిన డొంక ప్రదేశాన్ని ఆక్రమించుకున్న రైతుకు మేలు జరిగేలా.. నాకు అన్యాయం చేసేలా.. నా వ్యవసాయ భూములోనే గల పొలం స్థలాన్ని దారికి ఇవ్వమని ఇబ్బంది పెట్టారు.ఈ విషయాన్ని మేము వ్యతిరేకించాం.. మా భూమి మేము ఎందుకు ఇస్తాము.. ఇది మా సొంత భూమి అని ఎస్ఐకి చెప్పి ఇంటికి వెళ్ళిపోయాం. ఈరోజు అనగా ది. 7/4/2026న మంగళవారం రోజున ప్రభుత్వ డొంక ప్రదేశాన్ని ఆక్రమించిన యలముడి శేఖర్ (సర్వేనెంబర్ 379), పోలంపల్లి ఉపేందర్ (సర్వేనెంబర్ 378), వీరికి అనుకూలంగా ఉన్న పెద్దమనుషులలో జటామ్గి వెంకన్న మళ్లీ ఈరోజు పంచాయతీకి రావాలని స్థానిక పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ దండా రంగయ్య సమక్షంలో పిలిపించారు. ఈ విషయంపై నేను, నా భార్య ఇద్దరం కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లాం. ఎడి ఖమ్మం సర్వే ప్రకారం కుదరదు, అది తప్పు అని వారే సొంతంగా నిర్ణయిస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసేలా నీ వ్యవసాయ భూమికి ఎలా వెళ్తావు నీ సంగతి చూస్తా నీ అంత చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడి మాపై (నేను, నా భార్య) దాడులు చేశారు. మా కుటుంబంలో నేను, మా నాన్న, మా తమ్ముడు వికలాంగులం అవ్వడంతో సమాజంలో వెనుకబడి ఉండడం చేత మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. నన్ను ఒంటరిగా రమ్మని చెప్పడంతో నేను నా భార్యని తీసుకొని వెళ్ళాను. తీరా అక్కడికి వెళ్లేసరికి అవతల వైపు వ్యక్తులకు సంబంధించి 30 మంది దాకా వత్తాసుగా వచ్చారు. వీరందరూ కలిసి మమ్మల్ని బలవంతంగా ఒప్పందానికి ఒప్పుకోవాలి అంటూ అసభ్యకరమైన పదజాలం వాడుతూ నన్ను, నా భార్యను కొడుతూ ఇష్టానుసారంగా దౌర్జన్యం చేశారు. నన్ను చంపుతాను అంటూ బెదిరింపులకు పాల్పడుతూ మీది మీదికి వచ్చారు. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వే ప్రకారంగా క్షేత్రస్థాయిలో ఉండేలా చూస్తూ మాపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మాకు వీరందరినీ నుంచి ప్రాణహాని ఉందని, వెంటనే మాకు ప్రాణ రక్షణ కల్పించాలని మీడియా ద్వారా కోరుతున్నామన్నారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : విద్య అనేది పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సంపూర్ణమైన వికాసవంతమైన వాతావరణంలో అత్యుత్తమ ప్రమాణాలను అనుసరిస్తూ వెలుగులతో కూడిన విద్యను అందిస్తున్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం అభినందనీయుమని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. కొవ్వూరు పట్టణంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు స్కూలు ఆవరణ నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.విద్యార్థులు విద్యార్థులకు స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చేసిన సంస్కృతి కార్యక్రమాలను అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురుందేశ్వరి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పాఠశాల తరగతి గదుల నుండి నిర్మితమవుతుందని పెద్దలు చెప్పిన విధంగా పాఠశాల నందు ఉన్నత విద్యను అందించి భావితరానికి దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యార్థులను తయారు చేయవలసిన ఆవశ్యకత విద్యాసంస్థలపై ఉందన్నారు. చిన్ననాటి నుండే విద్యార్థులకు సెంట్రల్ సిలబస్ను అందిస్తూ నాణ్యత, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని అన్నారు. స్కూల్ యాజమాన్యం సభ్యులు మాట్లాడుతూ చిన్నారులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ వారిలోని విద్యలోను క్రీడలలోను రాణించేందుకు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను తీర్చిదిద్దుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్ని సూర్యదేవర రంజిత్, దాయన రామకృష్ణ బోడపాటి ముత్యాలరావు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ జి నరేష్, వైస్ చైర్మన్ ప్రిన్సిపాల్ ఎం సుకన్యవాణి, డైరెక్టర్ జి సౌజన్య,ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సొసైటీ న్యూఢిల్లీ నారాయణ కుమార్ కర్ణ, కరాటే టీచర్ ఆళ్ల రాధా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# మా మహిళల జోలికి వస్తే తాటతీస్తాం..

## మావిగన్ దెబ్బ కు టీడీపీ కూటమి కుదేలు....

## నీది కొత్త పలుకు కాదు.. చెత్త పలుకు..

## ఏబీఎన్ రాధాకృష్ణ పై మండిపడ్డ మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

**మంత్రాలయం, ఏప్రిల్ 7 నీలగిరి వార్త**

మంత్రాలయం:ఏబీఎన్ రాధాకృష్ణ కొత్త పలుకు లో అత్యంత దిగజారి వైఎస్సార్సీపీ నేత లు, నాయకుల కుటుంబాలు, వారి భార్య ల గురించి మాట్లాడటం ఆయన నీచ బుద్ధి కి నిదర్శనమని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధాకృష్ణ కడుపు కి అన్నం తిన్నే మనిషి అయితే ఇలాంటి వ్యాఖ్యలు చేయడని అతడి చండాలమైన భాషను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. రాధాకృష్ణ నీ నీచమైన చరిత్ర గురించి అందరికీ తెలుసని అలాంటి నువ్వు మహిళల గురించి మాట్లాడటం సిగ్గు చేట్టన్నారు.నీ మీద వచ్చిన విమర్శలకు ఏ రోజైనా సమాధానం చెప్పే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ నుంచి పార్టీ ని గుర్తు ను డబ్బును లాక్కోవడంలో చంద్రబాబు కి బ్రోకర్ వ్యవహారించిన రాధా కృష్ణ చరిత్ర అందరికీ తెలుసునని అన్నారు.మావిగన్ తో అమరావతి కోటకు బీటలు జగన్ ప్లాన్ బీ గా ప్రతిపాదించిన మావిగన్ మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కారిడార్ తో కూటమి నేతల అవినీతి కోటలు బద్దలవుతున్నాయని చెప్పారు.ఆ భయంతోనే ఎల్లో మీడియా జుగుప్సాకరంగా వ్యక్తిత్వహననానికి దిగుతొందని మండిపడ్డారు.రాష్ట్ర రాజధాని పై ప్లాన్ బీ గా జగన్ ప్రతిపాదించిన మావిగన్ పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతొందని ఇది చూసి ఓర్వలేక చంద్రబాబు తన ఎల్లో ముఠాను రాక్షసుల్లా రంగంలోకి దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల దృష్టి మళ్ళించాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియా లో నెగిటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారన్నారు.



రాజధాని పేరు తో కూటమి కోట్ల రూపాయలు దోచుకోని దాచుకోవడం కోసమని మావిగన్ తప్పు దొవ పట్టించేందుకు ఏబిఎన్ ఇలాంటి నీచ వ్యాఖ్యలు చేయడం సరికాదని వెంటనే క్షమాపణ చెప్పకపోతే ప్రజలు, మహిళలు నడి రోడ్డు మీద బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి హెచ్చరించారు.ఒక్క అమరావతి ప్రాంతానికే కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మావిగన్ ను జగన్మోహన్ రెడ్డి ప్లాన్ బీ గా ప్రకటించారని వివరించారు. అమరావతి కి పెట్టే ఖర్చు లో కొంతైనా సీమలో పెండింగ్లో ఉండే ప్రాజెక్టు ల కోసం ఖర్చు చేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన కోరారు.

# మంత్రాలయం గ్రామ రైతులు చలో ఆదోని ఆర్డీవో ఆఫీస్

**మంత్రాలయం, ఏప్రిల్ 7 నీలగిరి వార్త**

మంత్రాలయం గ్రామ రైతులు చలో ఆదోని ఆర్టీవో ఆఫీస్ కి కార్యక్రమంలో భాగంగా ఆదోని ఆర్డీవో కృష్ణ కు రైతుల సమస్యలు విన్నవించుకోవాలని వెళ్ళగా ఆర్టీవో విధుల్లో భాగంగా కర్నూల్ వెళ్ళగా ఇంచార్జి ఏవో కు రైతులు తమ సమస్యలు వివరిస్తూ తరతరాలుగా భూములను సేద్యం చేస్తూ నేటికీ అనుభవంలో ఉన్న రైతుల భూములకు సంబంధించిన అసలైన పత్రాలు ఉన్నాగానీ తమ గోడు వినే నాధుడే లేరని వాపోయారు.ఈ సందర్భంగా రైతులందరూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏళ్ల తరబడి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరిస్తున్నామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ నందు ఎన్నిసార్లు తమ సమస్యల విన్నవించికున్నా ప్రజా ప్రచారం తప్ప ఫలితం శూన్యమని శ్రీ మఠం యాజమాన్యం దగ్గర రైతుల భూమి కి సంబంధించి ఎటువంటి పత్రాలు ఉన్నాయో వాటిని రైతుల పత్రాలు కూడా పరిశీలించాలని ఆర్డీవో కేవలం ఎఫ్ ఎల్ ఆర్ రిజిస్టర్ నందు పట్టాదారు కాలాము నందు శ్రీ రాఘవేంద్ర స్వామివారి మఠం అని ఉన్నందున ఇది మఠం భూమి అని ఎండార్స్మెంట్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ఎఫెలర్ రిజిస్టరు ఇప్పటిది కాకుండా మొట్టమొదటి 1956 ఎఫెలర్ లో తమ పెద్దలపెర్లు ఉన్నాయని వాటినిచూపించకుండా ఇప్పుడున్న ఎఫెలర్ చూపిస్తున్నారని మా పెద్దల పేర్లు ఎవరు చెప్తే తీసేసారు ఏ బేస్ పైన తీసేసారని రైతుల కోరారు 2006 నాటి ఎమ్మార్వో శ్రీమతి భాగ్యరేఖ చేసిన తంటా రైతులను సంప్రదించకుండా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తమ పెద్దల పేరు తొలగించి శ్రీ మఠం పేరు ఎక్కించిన నందన




ఇప్పటికీ మంత్రాలయం రైతులకు పెద్ద ఉరితాడుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రైతులకు తగు న్యాయం చేయాలని తమ యొక్క సమస్య పరిష్కారం కానియెడల గ్రామంలో ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని చలో సీఎం ఆఫీస్ పిలుపు ఇస్తామని రైతు సంఘాలు నాయకులు ప్రజా సంఘాల నాయకులు సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కామటి రాగన్న, ప్రహ్లాదశెట్టి, సున్నం రఘు, వణికి నాగరాజు, తిప్పయ్య, గుడిసె కాశం, వెంకటేష్, ఇడపనూరు నరసప్ప రఘు, భీమేష్, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తినీ అరెస్ట్ చేసిన పోలీసులు..

## 94 మద్యం సీసాలు స్వాధీనం..

**మంత్రాలయం, ఏప్రిల్ 7 నీలగిరి వార్త**



మంత్రాలయం మండల కేంద్రంలోని నాగలదిన్నె రోడ్డులో సుంకప్ప తాత దర్గా దగ్గర బోయ పెద్దయ్య అనే వ్యక్తి మద్యం అమ్ముతున్నాడని సమాచారం రావడంతో మంత్రాలయం సిఐ రామాంజులు, ఎస్సై మల్లికార్జున తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు.ఈ దాడులలో అతని దగ్గర నుండి 94 మద్యం సీసాలు స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు.అనంతరం బోయ పెద్దయ్య ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం సరఫరా చేసిన అమ్మిన అలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలు ప్రారంభం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరుభారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలను మంగళవారం కొవ్వూరు పట్టణంలోని నాలుగో వార్డు అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వూరు అంబేద్కర్ ప్రజాసేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ మాల సంఘాల జేఏసీ కన్వీనర్ బొంతా శ్యామ్ రవి ప్రకాష్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి 135వ జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. రాజ్యాంగన్ని కాపాడుకోవలసిన అవసరం ఉందని అంబేద్కర్ ఆలోచన లను గ్రామ గ్రామానికి తీసుకోని వెళ్లి రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులపై అవగాహనా కల్పించాలని పేర్కొన్నారు మాలల ఐక్యత కొరకు ప్రతివక్కరు కృషి చెయ్యాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సేవా సంఘం అధ్యక్షులు చెల్లె శేఖర్ బాబు, కార్యదర్శి గారపాటి రవికిషోర్, సహాయ కార్యదర్శి బొంతా కిషోర్, కోశాధికారి పాగోలు రాజా, స్పోర్ట్స్ కమిటీ అధ్యక్షులు గుబతాల సురేష్, మావుదూరి బంగారాజు, మూ కురుపు రామకృష్ణ, పురుషోత్తం చిన్న, అల్లాడి శ్రీనివాస్, పాతాళ మురళి, బొంత లక్ష్మణ్, నూక తట్టి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు

# నారాయణ స్కూల్ ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మూడు దాబాల వీధిలోని నారాయణ స్కూల్ నందు ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విభాగాలలోని యూకేజీ ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అకాడమిక్ ఇయర్ పూర్తిచేసుకుని తదుపరి తరగతి కి వెళ్తున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్ రాంబాబు తెలియజేసారు వినూత్నమైన కార్యక్రమాన్ని పిల్లలు ఎంతగానో ఆస్వాదించారు కార్యక్రమం లో పాల్గొన్న తల్లిదండ్రులు తమపిల్లలను కన్వోకేషను గౌన్ లో చూసి మురిసిపోయారు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో తమపిల్లలను ప్రోత్సహిస్తున్న నారాయణ మేనేజ్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రోతలను అలరించారు ఈ కార్యక్రమంలో ఏజీఎం పి రామిరెడ్డి, ఆర్ఐ సురేష్ , ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ రాణి ప్రదీపిక, ప్రైమరీ కో ఆర్డినేటర్ సాహిత్య , కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ సుధా, ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ వేణు, వైస్ ప్రిన్సిపాల్ రోజా, అకడమిక్ డీన్ మనోహర్ మరియు బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# రిలయన్స్ బయోగ్యాస్ పరిశ్రమ మూసివేయాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసన వలన గ్రామచుట్టుపక్కల గ్రామ ప్రజలకు వాంతులు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని రిలయన్స్ బయో గ్యాస్ పరిశ్రమ ఎదుట ఐ పంగిడి గ్రామ ప్రజలు ఆందోళన చేశారు. కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామ శివారులో నిర్మించిన రిలయన్స్ బయోగ్యాస్ పరిశ్రమ మూసివేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. పరిశ్రమ ప్రధాన గేటు వద్ద ప్రజలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఐ పంగిడి గ్రామ నాయకులు మాట్లాడుతూ పరిశ్రమ స్థాపించేటప్పుడు సమావేశం ఏర్పాటు చేసి ఎటువంటి కెమికల్లో కలపకుండా గడ్డితో మాత్రమే బయోగ్యాస్ తయారు చేస్తామని ప్రజలకు తెలియజేశారని కానీ ఇప్పుడు కెమికల్ కలిపి బయోగ్యాస్ తయారు చేస్తున్నారని దీని ద్వారా పరిశ్రమ నుంచి దుర్వాసన వెదజల్లుతోందని దాన్ని పీల్చడం ద్వారా వాంతులు, వికారం పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని రాత్రి సమయంలో కునుకు కూడా పట్టడం లేదని వాపోయారు. పరిశ్రమను నివాసాల మధ్య ఏర్పాటు చేయడమేటని ప్రశ్నించారు. జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన కాలుష్యకరక ఈ పరిశ్రమను నిర్వహణ వెంటనే ఆపాలని . ప్రాణాలహరించే పరిశ్రమ మాకు వద్దు అంటూ నినాదాలు చేశారు. పరిశ్రమ నుంచి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని కంపెనీ ప్రతినిధులతో తెలియజేశారు. లేనిపక్షంలో పరిశ్రమ ఎదుట చుట్టుపక్క గ్రామ ప్రజలందరూ కలిసి నిరాహార దీక్ష చేస్తామని వారు డిమాండ్ చేశారు.





# మహిళా భద్రత పై సీఐ అవగాహన కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఇంద్రమ్మ కాలనీలోని మహిళలకు మహిళలపై జరుగుతున్న నేరాలు ఇంట్లో ఆడపిల్లల్ని తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఫోక్సో కేస్ పై కాలనీ మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన పట్టణ సీఐ విశ్వం కొవ్వూరు ఇంద్రమ్మ కాలనీలో ని మహిళలకు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి , ఇటీవల పెరుగుతున్న నేరాల నేపథ్యంలో మహిళలు, చిన్నారుల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ఈ సందర్భంగా సీఐ విశ్వం మాట్లాడుతూ, ఇంట్లో ఉన్న ఆడపిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులతో మాట్లాడకుండా ఉండడం, అపరిచితుల నుంచి బహుమతులు లేదా ఆహారం తీసుకోకూడదని పిల్లలకు చెప్పాలని అన్నారు. అలాగే, పిల్లలు బయటకు వెళ్లినప్పుడు వారి కదలికలపై పర్యవేక్షణ అవసరమని చెప్పారు.పోక్సో చట్టం గురించి కూడా అవగాహన కల్పిస్తూ, చిన్నారులపై లైంగిక దాడులు, వేధింపులు జరిగితే కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, పోలీసులు ఎల్లప్పుడూ సహాయానికి సిద్ధంగా ఉంటారని సీఐ విశ్వం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# మెగా ప్రాజెక్ట్ కు ఇది శ్రీకారం.

తగ్గనున్న ట్రాఫిక్ రద్దీ.. మల్టీలెవల్ పార్కింగ్ సదుపాయం ప్రస్తుతం మహారాష్ట్ర, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే బస్సులు కూకట్పల్లి, పటాన్చెరు, బీహెచ్ఎల్ వంటి ప్రధాన రహదారులపై నిలపడం వల్ల విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. కొత్త టెర్మినల్ అందుబాటులోకి వస్తే, ఈ బస్సులన్నింటినీ గాజుల రామారానికి మళ్లిస్తారు. అంతేకాకుండా, వాహనదారుల సౌకర్యార్థం అండర్ గ్రౌండ్లో మల్టీలెవల్ పార్కింగ్ యార్డ్ను కూడా ఏర్పాటు చేయనున్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరో 10 కొత్త బస్ డిపోలను నిర్మించేందుకు కూడా ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. రవాణాను ఆధునీకరించడానికి, నగర రద్దీని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రధానమైన కొత్త బస్ టెర్మినల్లను అభివృద్ధి చేస్తోంది. వీటిలో జీడిమెట్ల/గజలారామారం సమీపంలో 100 ఎకరాల టెర్మినల్, శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో 150 ఎకరాల సదుపాయం ప్రధానమైనవి . ఈ ప్రాజెక్టులలో ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ హబ్లు, వాణిజ్య సముదాయాలు, అలాగే ఉప్పల్, ఎల్.బి. నగర్, లింగంపల్లి వంటి శివారు ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ వంటి సౌకర్యాలు

తెలంగాణలో కీలక కొత్త బస్ టెర్మినల్ ప్రాజెక్టులు

### గజులారామారం మెగా టెర్మినల్:

నగర రద్దీనితగ్గించడంపై దృష్టి సారించిన 100 ఎకరాల ప్రాజెక్ట్. ఇందులో 30 ఎకరాల అంతర్రాష్ట్ర టెర్మినల్, 20 ఎకరాల నగర టెర్మినల్ మరియు 10 ఎకరాల ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ స్టేషన్ ఉన్నాయి. శంషాబాద్ విమానాశ్రయ టెర్మినల్: అనుసంధానాన్ని

మెరుగుపరచడానికి మరియు దక్షిణ ప్రాంత ట్రాఫిక్ను సులభతరం చేయడానికి, విమానాశ్రయం సమీపంలోని బహదూర్ గూడ వద్ద 150 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బస్ టెర్మినల్ను నిర్మించాలని ప్రణాళిక చేయబడింది. శివారు టెర్మినల్లు నగరంలోపల ట్రాఫిక్ను తగ్గించడానికి, ఉప్పల్, ఎల్.బి. నగర్, లింగంపల్లి, ఆరామ్ఘర్, కీసర, కూకట్పల్లి మరియు మెడ్చల్లో సహా 12 కొత్త టెర్మినల్లను ఏర్పాటు చేయాలని యోచిసున్నారు.

ఉప్పల్, ఎల్.బి. నగర్, లింగంపల్లి, ఆరామ్ఘర్, కీసర, కూకట్పల్లి మరియు మెడ్చల్లో సహా 12 కొత్త టెర్మినల్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.

కొత్త డిపోలను నిర్మిస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 13 ఆధునిక బస్ స్టేషన్లను నిర్మిస్తున్నారు.

కొత్త మౌలిక సదుపాయాల యొక్క ముఖ్య లక్షణాలుఎలక్ట్రిక్ మొబిలిటీపై దృష్టి: ప్రాజెక్టులలో ఎలక్ట్రిక్ బస్సులఛార్జింగ్ కోసం ప్రత్యేక స్థలాలు ఉన్నాయి.

రద్దీ తగ్గింపు దృష్టిలో ఉంచుకొని అంతర్రాష్ట్ర ట్రాఫిక్ను నగర కేంద్రం నుండి మళ్లించడానికి రూపొందించబడింది.

ఆధునిక సౌకర్యాలు,ఆధునిక వసతులు, షాపింగ్ మరియుమెరుగైన కనెక్టివిటీని అందించడానికి వీ+దీూ మాదిరిగానే దశలవారీగా పూర్తి చేయాలని భావిస్తున్న ఈ ప్రాజెక్టులు, ప్రతిరోజూ అధిక సంఖ్యలో ప్రయాణించే వారికి మరియు మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వంటి కార్యక్రమాల వల్ల పెరిగిన డిమాండ్కు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడ్డాయి.

### ఛార్జింగ్ స్టేషన్

ఎలక్ట్రిక్ బస్సుల బ్యాటరీలను ఛార్జ్ చేసేందుకు ఛార్జింగ్ స్టేషన్ అవసరం. ఇక్కడి డిపో బస్సులతోపాటు, అంతర్రాష్ట్ర బస్సులు, ఇతర బస్సులకు ఛార్జింగ్ వసతి కల్పించేలా ఇక్కడ 15 ఎకరాలలో ఛార్జింగ్ స్టేషన్ నిర్మించాలని భావిస్తున్నారు.

### మల్టీలెవల్ పార్కింగ్ యార్డ్

టెర్మినల్కు నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు రానున్నందున ఇక్కడ ఓ మల్టీలెవల్ పార్కింగ్ యార్డు కూడా రూపొందనుంది. దాన్ని భూగర్భంలో నిర్మించే యోచనలో ఉన్నారు.

### నైటోల్ట్ బస్సుల కోసం

జగద్గిరిగుట్ట వద్ద దాదాపు 60 వరకు బస్సులు నైటోల్ట్ ఉంటున్నాయి. వాటిని నిలిపేందుకు సరైన చోటు లేకపోవటంతో రోడ్ల మీదనే ఆపుతున్నారు. నైటోల్ట్ బస్సు సిబ్బంది పడుకునేందుకు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు.

### సిటీ సర్వీసులకు సిటీ టెర్మినల్

కూకట్పల్లి, కేపీహెచ్బీ, బీహెచ్ఎల్, బాచుపల్లి, గండిమైసమ్మ, గాజులరామారం.. . ఇలా ఈ సమీపంలోని చాలా ప్రాంతాల్లో ఉన్న వందల సంఖ్యలోని కాలనీలకు వెళ్లి వచ్చే సిటీ బస్సులకు కూడా టెర్మినల్ అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో అంతర్రాష్ట్ర సర్వీసులతోపాటు సిటీ బస్సులకు కూడా ఇక్కడ సిటీ టెర్మినల్ నిర్మించాలని నిర్ణయించారు. 20 ఎకరాలలో సిటీ టెర్మినల్ నిర్మించనున్నారు.

### ఎలక్ట్రిక్ బస్సు డిపో

భవిష్యత్లో నగరంలో ఆర్టీసీ సర్వీసులన్నీ ఎలక్ట్రిక్ బస్సులే ఉండనున్నాయి. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద తెలంగాణ ఆర్టీసీకి కేంద్రం 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. మరో ఆరు నెలల నుంచి ఏడాదిన్నర కాలంలో ఆ బస్సులు సమకూరనున్నాయి. వాటి కోసం ప్రస్తుతం ఉన్న డిపోలు కాకుండా కొత్తగా పది డిపోల వరకు నిర్మించాలని ఆర్టీసీ ప్రతిపాదిస్తోంది. ఇక్కడ భారీ డిపోను నిర్మించాలని ఆర్టీసీ నిర్ణయించింది. 10 ఎకరాల విస్తీర్ణంలో ఆ డిపో ఉండనుంది.

### రోడ్లపై బస్సులు ఆగకుండా..

కేపీహెచ్బీ చుట్టుపక్కల ప్రాంతాల్లో వందల సంఖ్యలో కాలనీలు పుట్టుకొచ్చాయి. కొత్త కాలనీలు శరవేగంగా రూపొందుతున్నాయి. నిత్యం ఈ ప్రాంతం నుంచి వేల సంఖ్యలో ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో వందల సంఖ్యలో బస్సులు ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో రోడ్లమీదనే ఆగుతూ ప్రయాణికులను ఎక్కించుకుంటున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి, రాష్ట్రంలో మెదక్ రీజియన్ నుంచి అంతర్రాష్ట్ర, రాష్ట్ర సర్వీసులు వచ్చి రోడ్ల మీదనే ఆగుతున్నాయి.

భవిష్యత్లో దూర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు నగరంలోకి వెళ్లకుండా ఇక్కడే నిలిచిపోయేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికీ చాలా బస్సులు పటాన్చెరు, బీహెచ్ఇఎల్, లింగంపల్లి తదితర ప్రాంతాల్లో ఆగిపోతున్నాయి. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ చిక్కులు నెలకొంటున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని, బస్సులు రోడ్లమీద ఆగకుండా ప్రత్యేకంగా ఓ టెర్మినల్ నిర్మించి అందులోనే ఆగేలా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాదాపు 30 ఎకరాల్లో అంతర్రాష్ట్ర బస్సుల కోసం టెర్మినల్ నిర్మించనున్నారుహైదరాబాద్లో 100 ఎకరాల్లో అద్భుత నిర్మాణంట్రాఫిక్కు చెక్, రియల్ ఎస్టేట్ కు బూస్ట్ దాణా వ్యవస్థను మరిం సమర్థంగా మార్చేందుకు తెలంగాణ ఆర్టీసీ లక నిర్ణయం తీసుకుంది. నగరంలో ఇప్పటికే ఉన్న ఎంజీబీఎక్ తరహాలో సురో భారీ ఖాన్ టెర్మినల్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. ప్రస్తుతం నగరంలో ప్రధాన కేంద్రంగా ఉన్న ఎంజీబీవర్ పై చారీ ఒత్తిడి ఉంది. నగరం విస్తరించడంతో పశ్చిమ హైదరాబాద్ ప్రాంతాల్లో ప్రమాణికుల రాకపోకలు వేగంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో టీడిమెట్ల వద్ద కొత్త బస్ టెన్మిరల్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్మరల్ నిర్మాణం పూర్తయితే మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరంలోకి వెళ్లకుండా ఇక్కడే నిలిసే విధానం తగ్గే అవకాశం ఉంది. కూకట్పల్లి మోహన్ బీ బాధపల్లి గాజులరామారం, గండిమైనము వంటి ప్రాంతాలు గత కొన్ని సంవత్సరాల్లో వేగంగా అభివృద్ధి చెందాయి. కొత్త కాలనీలు పెరగడంతో ప్రయాణికుల సంఖ్య కూడా భారీగా పెరిగింది.

ప్రస్తుతం అనేక అంతరాష్ట్ర పస్సులు, రాష్ట్ర సర్వీసులు రోడ్డపై ఆగి ప్రయాణీకులకు ఎర్పించుకుంటున్నాయి. దీనివల్ల ట్రాపిక్ సమస్యలు తీవ్రంగా మారుతున్నాయి. కొత్త టెక్నికల్ నిర్మాణంతో ఈ సమస్యదు పరిష్కారం బభించే అవకాశం ఉంది.

దాదాపు 30 ఏకరాల్లో అంతరాష్ట్ర జనులు టెర్మినల్ నిర్మించాలనే ప్రణాళిక ఉంది. దీంతో బస్సులు రోడ్డపై అగకుండా ప్రత్యేకంగా

ఏర్పాటు చేసే ట్లోనే 20 షేలా చర్యలు తీసుకోనున్నాడు.ఈ ప్రాంతం నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు రోజూ మంద ప్రయాణిస్తున్నారు. కూకటిపల్లి, బీహెచ్ఎల్, లింగంపల్లి బాచుపల్లి ప్రాంతాలకు సిటీ బస్సులు ఎక్కువగా సదుస్తున్నాయి, ఈ నేపథ్యంలో సిటీ సర్వీసులకు కూడా ప్రత్యేకంగా టెన్నిటల్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాడు. దాదాపు 10 ఎకరాల్లో సిటీ బస్ టెర్మినల్ నిర్మించనున్నారు. ఇవి పూర్తయితే సగం ఇస్సుల నిర్వహణ మరింత సులభం

హైదరాబాద్లో మరో అద్భుతం.!

అవుతుంది. ప్రయాణికులకు కూడా ఒకే ప్రవేశంలో బస్సులు అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణ కృష్ణా ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని పెంచే దశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్ని వావీ పసల పకం న తెలంగాణ అర్జీనీకి సుమారు 2000 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరయ్యాయి ఇవి వచ్చే ఏగారి లోపు దశల వారీగా అందుబాటులోకి రానున్నాయిఈ నేపథ్యంలో జీడిమెట్ల బెర్మినల్ వద్దనే 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సులు డిపో, 10 ఎకరాల్లో వాంగ్ స్టేషన్ నిర్మించాలనిప్రతిపాదించారు. ఇక్కడి ఛార్జింగ్ నడపాయం ప్రాంతాల మూచి వచ్చే క్ట్రిక్ అచ్చులకు కూడా ఉపయోగపడేలా ఏర్పాటు చేసే యోచన ఉంది.అదనంగా ప్రయాణికుల కోసం ముల్టీరెనల్ పార్సింగ్ యార్డ్ కూడా నిర్మించనున్నారు. భూగర్భంలో పార్నింగ్ కడుపాయల ఏర్పాటు చేసే ఆవకాశం ఉంది.కొత్త బస్ టెర్మినల్ నిర్మాణం జీడిమెట్ల పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి పెద్ద ఊపునిస్తుంది అని నిపుణులు

సాధారణంగా మెట్రో, బెన్ టెర్మినల్ రైల్వే స్టేషన్ వంటి పెద్ద కవాణా కేంద్రాలు ఏర్పడితే ప్రాంతాల్లో భూముల విలన ప్రాజెక్టు ప్రభావంతో కూకట్పల్లి, కేపీహెబి గండిమైసమ్మ, గాజులరామారం, జీడిమెట్ల ప్రాంతాల్లో నివాస ప్రాజెక్టులు కమర్షియల్ కాంప్లెక్సులు పెరిగే అవకాశం ఉంది. రవాణా సౌకర్యాలు మెరుగవడంతో కొత్త గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు షాపింగ్ సెంటర్లు అభివృద్ధి మొదుతాయని రియల్ ఎస్టేట్ రంగం అంచనా వేస్తోంది.

మొత్తం మీద జీడిమెట్ల వద్ద నిర్మించబోయే ఈ మెగా ఇప్ తీసుకురానుంది. కూఫిక్ సమస్యలు తగ్గడం మాత్రమే కాదు, టెర్మినల్ హైదరాబాద్ రవాణా వ్యవస్థలో కీలక మార్పులు పశ్చిమ హైదరాబాద్ ప్రాంతాల అభివృద్ధికి కూడా ఇ ఉతమివ్వనుంది.

మొదటిపేజీ తరువాయి

# ముడ్డిలో పెట్టిన పైపు..!

## మృతి చెందిన యువకుడు!

నీలగిరి వార్త ప్రతినిధి



ఇద్దరు స్నేహితులు నవ్వుతూ చేసిన తమాషాతో ఒకరు ప్రాణం కోల్పోయారు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ సీఐ సీతారాం తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ శివారులోని విజయ నేహా పరిశ్రమలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పవన్, సాయి అనే ఇద్దరు యువకులు పనిచేస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఇద్దరు స్నేహితులు నవ్వుతూ తమాషాలాడారు. ఈ క్రమంలోనే సాయి పరిశ్రమలో వాడే గాలి పైపును పవన్ ముడ్డిలొ పెట్టాడు. దీంతో పవన్ (20) మరణించాడు. మృతుడు పవన్ సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ సీతారాం తెలిపారు..

# ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద

నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 129 – సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లోని మారుతి మెడికల్ హాల్ వద్ద పుప్పాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు ద్వారా పేద ప్రజలకు సేవలను అందిస్తున్న పుప్పాల ఫౌండేషన్ డైరెక్టర్ మరియు డివిజన్ ప్రెసిడెంట్ పుప్పాల భాస్కర్, మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్స్ యాజమాన్యానికి నా అభినందనలు, ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఏ ఉచిత వైద్య శిబిరాన్ని నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం బస్తీలోని హరి హర క్షేత్రం శివాలయం నిర్మాణ పనులను ఎమ్మెల్యే గారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు మధుమోహన్, ఫెరోజ్, సాజిత్, ప్రశాంత్, బషీరుద్దీన్, ప్రభుదాస్, రవి, ముకుందం, ప్రభుదాస్, కోల శ్రీకాంత్, హేమలతా రెడ్డి, లావణ్య, ధనలక్ష్మి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆర్టీసీ లక్ష్మీనారాయణ, భద్రప్ప, సంజీవరెడ్డి, వరప్రసాద్, అనిల్, రవితేజ, సుమన్, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రారంభమైన శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

### శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి చరిత్ర

తాండూర్ నడిబొడ్డున వెలసిన శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి ఆలయానికి ఒక చరిత్ర ఉంది. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో బీదర్ పట్టణానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న బావిగి గ్రామంలో జరిగే భద్రేశ్వర స్వామి ఉత్సవాలను తిలకించేందుకు తాండూరు పట్టణానికి చెందిన పటేల్ బసన్న ఎడ్ల బండి కట్టుకొని అక్కడికి వెళ్లేవారు. ఈ ఉత్సవాలకు వెళ్లిన పటేల్ బసన్నకు కలలో వచ్చిన భద్రేశ్వర స్వామి నీవు తీసుకువచ్చిన ఎడ్ల బండిని అక్కడే వదిలిపెట్టి సొంత ఊరికి వెళ్లాలని సలహా ఇచ్చారంట. అయితే ఎడ్ల బండిని అక్కడే వదిలి పెట్టడానికి మనసొప్పక ఎడ్ల బండి ఇంతవరకు తీసుకొస్తుండగా భద్రేశ్వర స్వామి ఎడ్ల బండిని వెంబడించారు. పటేల్ బసన్న భద్రేశ్వర స్వామిని ఎడ్ల బండి ఎక్కమని కోరుతారు. అందుకు మఠం స్వామి నిరాకరించి కాలినడకన తాండూర్ కు వచ్చారట. ప్రస్తుతం ఉన్న భద్రేశ్వర స్వామి దేవాలయంలోని గర్భగుడిలో అదృశ్యమయ్యారని కథనం ఉంది. అదే రోజు రాత్రి బావిగి బద్వేశ్వరుడు బసన్నకు స్వప్నంలో దర్శనమిచ్చి నేనెక్కడికి పోలేదు నీ బండి ఆగిన చోటే అదృశ్య రూపంలో ఉన్నాను. ఇక్కడే ఆలయాన్ని నిర్మించాలని స్వామి కోరినట్లు చరిత్రలో ఉంది. అదే రోజు నుంచి బసన్న గర్భగుడిని నిర్మించి ఆలయ నిర్మాణం పనులు చేపట్టినట్లు పూర్వీకులు చెప్పుకుంటున్నారు. ఇలా రాను రాను స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

### శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి జాతరకు 300 ఏళ్ల చరిత్ర

శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి జాతరకు 300 ఏళ్ల చరిత్ర ఉందని పూర్వీకులు చెపుతుంటారు. తాండూర్ లో వెలసిన శ్రీ బావిగి భద్రేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తాండూర్ ప్రాంత ప్రజలతోపాటు పక్క రాష్ట్రాలైన కర్ణాటక , మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు రంగారెడ్డి, మహబూబ్ నగర్, వికారాబాద్ హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భద్రేశ్వర స్వామిని దర్శించుకుంటారు. శ్రీ భద్రేశ్వర స్వామి ఆలయంలో నిత్యం పూజలు జరుగుతుంటాయి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూజలతో పాటు ధార్మిక ప్రసంగాలు బసవ శివపురాణ ప్రవచనాలు నిర్వహిస్తారు. ఈ ఆలయంలో శివలింగాన్ని నల్ల రాతితో ఏర్పాటు చేయగా, ఉమామహేశ్వర, విగ్నేశ్వర, అక్కమా దేవి మూర్తులను పాలరాతి తో రూపొందించారు. ఆలయం పైన అల్లమా ప్రభు బసవేశ్వరాది శివ శరణలతోపాటు పార్వతీ పరమేశ్వరులు, లక్ష్మీనారాయణ శ్రీ వాణి చతుర్ముఖం విగ్రహాలు దేవాలయ శోభను మరింత పెంచాయి. అదేవిధంగా ఇటీవల నిర్మించిన గాలి గోపురం తో ఆలయ శోభను మరింత సంతరించుకుంది.

జాతర ఉత్సవాలు విజయవంతంగా చేపడతాం : ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ కుమార్. భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలను విజయవంతంగా చేపడతామని ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ కుమార్ తెలిపారు. నేటి నుంచి ప్రారంభమైన ఉత్సవాలు వారం రోజులపాటు కొనసాగుతాయని వివరించారు. ప్రధానంగా ఈనెల 11న రథోత్సవం, 12న లంకా దహనం కొనసాగుతుందని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు నిత్య అన్నదానం తో పాటు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు పల్లకి సేవ నిర్వహించడం జరుగుతుందన్నారు.



### అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం : ఆలయ కమిటీ ఈ ఓ శేఖర్ గౌడ్

భద్రేశ్వర స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు యువ శేఖర్ గౌడ్ తెలిపారు ప్రతి ఏడాది వారం రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు వివరించారు. జాతరకు వచ్చే భక్తులకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను కల్పించినట్లు పేర్కొన్నారు.





# దేవరకొండ లో మహిళలకు జర్దోసి మగ్గం వర్క్ ఉచిత శిక్షణ

దేవరకొండ నీలగిరి వార్త

బ్యాకర్ల గ్రామీణ మరియు ఔత్సహికుల అబివృద్ధి సంస్థ ఆద్వర్యంలో, స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బి. సత్తయ్య పర్యవేక్షణలో జర్దోసి మగ్గం వర్క్ ఉచిత శిక్షణ ఇవ్వబడును. ఆసక్తి కల్గిన వారు ఆధార్ కార్డు జీరాక్స్, 3పాస్ ఫోటోలు అందజేసి ప్రవేశం పొందగలరు. శిక్షణ కాలంలో లిఉచిత మధ్యహన బోజనం అందిచబడును, శిక్షణ ముగిసిన తదుపరి ప్రభుత్వ శిక్షణా పత్రం అందించబడును. కావున ఇట్టి సదావకాశాన్ని మహిళామణులందరు సద్వినియోగం చేసుకోగలరు.శిక్షణా కాలం 45 రోజులు 08/04/2026 ప్రారంభ తేదీసమయం10 4:30 వయసు పరిమితి 19 సం నుంచి 40 సంవత్సరాల మహిళలు స్థలం దేవరకొండపేరు నమోదుకు9949104515(బి.సత్తయ్య నంబర్ కు ఫోన్ చేసి మీ పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకోని సీటు బుక్ చేసుకోలరు

# దేవరకొండ సూపర్డెంట్ డాక్టర్ బి. రవి ప్రకాష్ కు కు ఉత్తమ అవార్డు

## పరిశుభ్రత విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అవార్డు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి లో పరిశుభ్రత విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, కాయకల్ప కార్యక్రమం కింద పరిశుభ్రత విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు, నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డా. పి. రవి ప్రకాశ్ కి, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మంత్రి చే హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికపై ఈ పురస్కారం ప్రదానం చేయబడినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అవార్డుకు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది సహకారం వల్లనే వచ్చిందని తెలిపారు.




# మున్సిపాలిటీ మెప్మా ఆద్వర్యంలోఐకెపి కేంద్రాలు ప్రారంభం

## ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:

రైతులకు మద్దతు ధర ఇవ్వడం కోసం ఐకెపి కేంద్రాలు ప్రారంభం చేస్తున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళ వారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయని గూడెం, పిల్లలమర్రి, కుడకుడలో మున్సిపాలిటీ పట్టణ పేదరిక సంస్థ. మెప్మా ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్రేడ్ దాన్యానికి 2389/- రూపాయల మద్దతు ధర ఇస్తున్నట్లు చెప్పారు. ఐకెపి కేంద్రాల నిర్వాహకులు దాన్యం కొనుగోలు చేసిన వెంటనే వారికి కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యం పంపాలని అన్నారు. రైతులు తేమ శాతం 17 వుండెలా దాన్యం తీసుకుని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లు ఎల్గూరి ఇందిర వీరయ్య , కోడి నాగరాజు, బాణోతు సైదులు , వెంకటి కృష్ణా రెడ్డి, కుంభం రాజేందర్, నాయకులు పందిరి మల్లేష్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ రమేష్ , టిఎంసి శ్వేత, నాయక్, ఎడి ఎమ్ సి వసంత్ కుమార్, రేణుక, సిఓ లు ఉమారాణి, సువర్ణ,ఐకెపి కేంద్రాల నిర్వాహకులు రాయని గూడెం - 2 గౌతమి, ధనమ్మ, మంగమ్మ, పనిమా, రమణ, పద్మ, పిల్లలమర్రి -2 నిర్వాహకులు అనిత, సుజాత, నాగమ్మ, కుడకుడ కేంద్రం నిర్వాహకులు సంధ్యా రాణి, కవిత, నాగమణి, వేములకొండ లక్ష్మయ్య, బూర సైదులు, బూర శేఖర్, రెడబోయిన నవీన్, శివమణి తదితరులు పాల్గొన్నారు. రాయనిగుడెం- 1 నిర్వాహకులు ఎల్గూరి వినోద, జ్యోతి, సునీత, నామశిరీష,
పాల్గొన్నారు.



# దేవరకొండలో విషాదం డీసీఎం కింద పడి వ్యక్తి మృతి

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.దేవరకొండ మండలంలోని బుడ్డ తండకు చెందిన మూడావత్ రమేష్ (30) అనే వ్యక్తి ఎండాకాలం కావడంతో తీవ్రంగా అలిసిపోయి చల్లదనం కోసం మైదానంలోని ఒక చెట్టు కింద నిద్రపోయాడు, అయితే అదే సమయంలో అక్కడికి వచ్చిన ఒక డీసీఎం వాహన డ్రైవర్ చెట్టు కింద పడుకున్న రమేష్‌ను గమనించకుండా అజాగ్రత్తగా బండిని అతనిపైకి ఎక్కించాడు.ఈ ప్రమాదంలో రమేష్ కు తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందదని ఎస్ఐ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# డిండి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరు.

## 2028 జూన్ నాటికి ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలి

## నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ మరియు రెవెన్యూ శాఖ, ఫారెస్ట్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ దేవరకొండ నియోజకవర్గంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తి, భూసేకరణ మరియు రైతులకు పరిహారం చెల్లింపుపై ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవరకొండ నియోజకవర్గంలోని పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ఇరిగేషన్ రంగంలో అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి" అని ఆయన అన్నారు.ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అలాగే భూనిర్వాసితులకు తగిన పరిహారం రోడ్డు భవనాల సకాలంలో అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయానికి నీరందించే ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు గ్రామాలు గుడితండా, హరిజతండా, పత్యతండా, కారోబార్తండా భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన



ఉపాధి ప్రభుత్వ బాధ్యత అని, భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.పెండ్లిపాకల ప్రాజెక్టు కింద భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాహితులందరికీ పరిహారం, పునరావాసం కల్పించాలి.గాజీనగర్, శాఖవెల్లి, నేరేడుగొమ్ము పరిధిలో ఉన్న భూములు మిస్సింగ్ సర్వే నెంబర్ వెంటనే సర్వే చేసి టైటిల్ ఇచ్చి, ప్రభుత్వం నుండి భూ నిర్వహితులకు నష్టపరిహారం చెల్లించాలి.ఈ కార్యక్రమంలో ఎస్సీ బద్రు నాయక్, ఎఫ్ డి ఓ రాజ్ కుమార్, ఆర్డీవో రమణా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనంత ప్రతాప్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలా,అరుణ, డీఎఫ్ఓ సంగీత, శ్రీనివాస్, ఈ ఈ లు సత్యనారాయణ, రాములు, జాదవ్ యాదవ్, డి ఈ లు,రెవెన్యూ, ఇరిగేషన్, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యవసాయ రంగంపై మూడు రోజుల అవగాహన

దేవరకొండ నీలగిరి వార్త

విద్యతో పాటు వ్యవసాయ రంగంలో రాణించేందుకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని దేవరకొండ గిరిజన గురుకుల బాలికల సి ఓ ఈ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. గత మూడు రోజులుగా విద్యార్థినీలకు వ్యవసాయ రంగంపై అవగాహన సదస్సులను నిర్వహించి మంగళవారం చివరి రోజు కావడంతో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు వ్యవసాయ రంగంపై పరిణితి చెందుతారని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఒకేషనల్ ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ సాయిరావన్ పరమేష్, కళ్యాణ్ లు సారథ్యం వహించగా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు నలగొండ జిల్లా ఆర్ సి ఓ రాము నాయక్ ఎంతో ప్రోత్సాహాన్ని అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ నేనావత్ రేఖ సుమన్, ఎస్ పి ఎల్ కవిత ,వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి విద్యార్థినిలు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం

నీలగిరి వార్త, సూర్యాపేట:

రైతులు దళారి చేతిలో మోసపోవద్దని ఐకెపి సెంటర్లను తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏఎల్ఎఫ్ మెప్మా ఆధ్వర్యంలో బిబి గూడెం, కాసింపేట, దాసాయి గూడెం, దుబ్బ తండా, కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ కొలిచే యంత్రాలు, తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు వంటి అవసరమైన సౌకర్యాలు సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు చిలుముల సునీల్ రెడ్డి, భూక్య జ్యోతి లింగ నాయక్, పడిదల సైదులు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సాదక్, సురేష్, వెంకట్ లాల్, సైదులు, కృష్ణయ్య, కొండ వెంకన్న, జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్, ఏడిఎంసి వసంత్ కుమార్, రేణుక, టిఎంసి శ్వేత, ఐకెపి కమిటీ నిర్వాహకులు బిబి గూడెం స్వప్న, నాగమణి కోటమ్మ, కాసింపేట కమిటీ నిర్వాహకులు జానమ్మ, ఎండి నసీఫా, సునీత వెంకమ్మ, ఆర్పి సౌడోజు వసంత, ఎస్.కె తమాబా, దాసాయిగూడెం కమిటీ నిర్వాహకులు పి శిరీష, జీ నిర్మల, శాంతమ్మ, ఆర్పి సైదమ్మ, జై పద్మ,అనిత ఆర్పి సునీత, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకుపల్లి ఎల్లయ్య, ఎస్.కె షాకేర, కె నాగమణి, ఆర్ లక్ష్మమ్మ, దుబ్బతండ ఐకెపి కేంద్రం నిర్వాహకులు బానోతు భద్రమ్మ, బానోతు శాంతి, భూక్య బుజ్జి, ఆర్పి ఎల్లోరా, ఎం లక్ష్మి, ఆర్పీలు సంధ్యారాణి, కవిత, కోట్ల మంజుల, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన సర్పంచ్

## ప్రజా ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## ఆరోగ్యమే మహాభాగ్యం

## సర్పంచ్ పులికంటి సుధాకర

నేరడుగొమ్ము నీలగిరి వార్త

గ్రామపంచాయతీ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షిస్తామని నేరేడు గోమ్ము సర్పంచ్ పులి కంటి సుధాకర్ అన్నారు.నేరడుగొమ్ము మండల కేంద్రంలో మంగళవారం 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ సర్పంచ్ పులికంటి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పులి కంటి సుధాకర్ మాట్లాడుతూ ఆరోగ్య విషయంలో అజాగ్రత్తలు వహించవద్దని ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఎఐ ఎక్స్ రే, కంటి పరీక్షలు,బి.పి,షుగర్ పరీక్షలు,రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా పంపిణి చేశామని అన్నారు.మెగా హెల్త్ క్యాంపును ఉపయోగించుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఆరోగ్యాంగా ఉండాలంటే ఆహారపు అలవాట్ల పైనే ఆధారపడి ఉంటుందని డాక్టర్ రాజేష్ తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ పులికంటి సుధాకర్, మెడికల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ రాహుల్, ఆఫీసర్ డాక్టర్ రాజేష్, మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య, అన్నెపురెడ్డి వెంకటయ్య, ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను,పంచాయతీ కార్యదర్శి శ్రావణ్,వార్డ్ మెంబర్ నాగటి అమృత,ఎంఎల్‌హెచ్పి శిరీష, ఏఎన్ఎం సరిత, ఆశా వర్కర్లులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్లపై పశువులను వదలదు

ప్రజల ప్రాణాలు బలి కావద్దు ఎస్సై బి ప్రవీణ్ కుమార్

మండల రైతులకు మునగాల పోలీస్ శాఖ సూచన హెచ్చరిక



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 07**

మునగాల: రోడ్లపై పశువులను వదలొద్దు, ప్రజల ప్రాణాలు బలికావద్దని, స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మండల రైతులకు సూచించారు, మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,

వేసవికాలం నందు, తమ పశువులను పాడి గేదెలను, బయట మేత కోసం కొందరు రైతులు గ్రామీణ ప్రాంతంలో రోడ్ల మీదికి హైదరాబాద్ విజయవాడ 65వ జాతీయ నెంబర్ రహదారిపై విచ్చలవిడిగా,వదిలేస్తున్నారని ఉన్నారు, తద్వారా రాత్రి వేళలో ప్రమాదాలలో పశువులు గేదెలు కనిపించక రోడ్డుపై వెళ్లే వాహనదారులకు, భారీ వాహనాలకు ఢీకొని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి అన్నారు, తద్వారా ఈ ప్రమాదాల్లో ప్రాణ నష్టం ఆస్తి నష్టం చోటు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఎంతోమంది ప్రాణాలు వదులుతున్నారు, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు, రాత్రి వేళలో ఆవులు, బర్రెలు, జాతీయ రహదారి మధ్యలో ఉన్న డివైడర్ల పై సంచరిస్తూ, రహదారులపై వెళ్లే వాహనదారులను, ప్రమాదాలకు గురి చేస్తున్నాయని, రైతులకు, గ్రామ యువత, గ్రామ సర్పంచులు డప్పు సాటింపు ద్వారా తెలియపరిచి, ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా పోలీసు వారికి సహకరించాలని అన్నారు, నిబంధనలను ఉల్లంఘించి పశువులను రోడ్లపైకి వదిలేస్తూ ఇతరుల ప్రాణాలకి ఇబ్బంది కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇచ్చేదించారు, మీ పశువుల రక్షణ మరియు ఇతరులప్రాణా రక్షణకు రైతులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

# రైతులను పరామర్శించడానికి వెళుతున్న బి.ఆర్.ఎస్ నాయకులను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదు

## బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బి.ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ కృష్ణయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

పరిగి మండలం రాపోల్, కళాపూర్, గ్రామాలల్లో భూములు కోల్పోతున్న, రైతులను పరామర్శించడానికి వెళ్తున్న, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ మంత్రివర్యులు తన్నీరు. హరీష్ రావు , మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్ర రెడ్డి , పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల.మహేష్ రెడ్డి జిల్లాలోని వివిధ మండలాలలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను, అక్రమ అరెస్టులు చేసి, వివిధ పోలీస్ స్టేషన్ లల్లో నిర్బంధించడాన్ని బిఆర్ఎస్ పార్టీ , రాష్ట్ర నాయకులు, బి ఆర్ టి యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, టైగర్. కృష్ణయ్య తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పరిగి మండలం కాళపూర్ మరియు రాపోలు గ్రామాలల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 1200 ఎకరాల భూమిని రైతులనుండి, బలవంతంగా లాక్కుంటుంది, భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించడానికి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు, తన్నీరు హరీష్ రావును, మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి జిల్లాలో దాదాపు అన్ని మండలాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను ,అరెస్టు చేసి, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని, హౌస్ అరెస్టులు చేయడాన్నీ, మహేష్ రెడ్డి గారిని వివిధ పోలీస్ స్టేషన్లో కు తరలించడాన్నీ కృష్ణయ్య తప్పు పట్టారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు భూములు కోల్పోతున్న రైతులను పరామర్శిస్తే తప్పేంటని ? కృష్ణయ్య ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేయకుండా, ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో వికారాబాద్ జిల్లాలో వేలాది ఎకరాల సారవంతమైన భూములను రైతుల నుండి బలవంతంగా, లాక్కుంటున్నారని విమర్శించారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తప్పకుండా రైతుల ఉసురు తలుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో, పేద రైతుల నుండి, వేలాది ఎకరాల సారవంతమైన భూమిని, మూడు పంటలు పండే భూమిని, గుంజుకొని గుంజుకొని రేవంత్ రెడ్డి కుటుంబం, ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని, విమర్శించారు. ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారికి భూములు తప్ప, రియల్ ఎస్టేట్ వ్యాపారం తప్ప, అభివృద్ధి పైన ఏమాత్రం శ్రద్ధ లేదని, రాష్ట్రం ఏమైతే నాకేంటి అని, వేలాది ఎకరాలు రైతుల నుండిభూములు గుంజుకొని, నేను, నా బంధు వర్గం, అభివృద్ధి చెందితే చాలు అన్నట్టుగా పరిస్థితులు ఉన్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ వాసి అయినందుకు జిల్లా ప్రజలు ఎంతో సంతోషపడ్డారని, వెనకబడ్డ వికారాబాద్ జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని సంతోషపడ్డరని , కానీ దానికి భిన్నంగా జిల్లాలో ఉన్న సారవంతమైన పేద రైతుల భూములను అన్నింటిని బలవంతంగా దౌర్జన్యంగా పోలీసు అధికారుల బందోబస్తు మధ్య గుంజుకోవడం ఏంటని కృష్ణయ్య ప్రశ్నించారు? లిపోలీసు శాఖను తన దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి, ప్రతిపక్ష పార్టీల నాయకులపై, రైతులపై, నిరుద్యోగులపై, అంగన్వాడి వర్కర్లపై, ఆశ వర్కర్లపై, రిటైర్డ్ ఉద్యోగులపై, నిరుద్యోగులపై, నిర్బంధ కాండను కొనసాగిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ, అరెస్టులు చేస్తూ, జైళ్లకు పంపుతున్నాడని విమర్శించారు. జిల్లాలో పోలీసులు పారదర్శకంగా ఉండాలని, అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారకూడదని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పు చేయనప్పుడు ప్రతిపక్ష పార్టీల నాయకులు వెళ్లి రైతులను పరామర్శిస్తే, తప్పేంటి ? అని ప్రశ్నించారు. గతంలో హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కోవడం జరిగిందని, రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీ భూములను లాక్కోవడం జరిగిందని, అలాగే లఘుచర్ల లో గిరిజన భూములను లాక్కోవడం జరిగిందని, మళ్లీ ఇప్పుడు పరిగి లోని పేద రైతుల భూములను లాక్కుంటున్నాడని, విమర్శించారు. ఇది మంచి పద్ధతి కాదని,





రైతుల భూములను రైతులకు ఇచ్చి, ప్రభుత్వ భూముల్లో వ్యవసాయానికి యోగ్యము గాని, భూముల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని కృష్ణయ్య సూచించారు. కాంగ్రెస్ పార్టీని రాబోవు ఎన్నికల్లో, రోజుల్లో, రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మిక వర్గం, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు కలిసి వంద గజాల లోతు కు బొంద పెడతారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రైతుల భూములు రైతులకి ఇచ్చి వారికి న్యాయం చేయాలని లేనియెడల రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ నిలబడుతుందని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. త్వరలోనే రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ కార్యచరణ ప్రకటిస్తుందని తెలియజేశారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల పఠనంలో బంగారు పతకాలు సాధించిన వారికి సన్మానం

## గీతా జ్ఞానం ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి అవసరం

## పాఠశాల స్థాయి నుండి గీతా జ్ఞానాన్ని విద్యార్థులకు నేర్పించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో కల్కి ఆలయంలో భగవద్గీత పారాయణ మహా యజ్ఞంలో భాగంగా సంపూర్ణ భగవద్గీత 18 అధ్యాయనాలు,700 ల లను కంఠస్థం చేసి శ్రీ గీతా పరివార్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన భగవద్గీత పోటీ పరీక్షల్లో బంగారు పతకాలు సాధించిన 13 మందికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ భగవద్గీత జ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరమే అని మానవుడు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కారం దీని ద్వారా లభిస్తుందని, ఉన్నత విలువలతో కూడుకున్న వ్యక్తుల నిర్మాణం జరగాలంటే ప్రతి ఒక్కరూ భగవద్గీత పట్టణం చేయాలని అన్నారు కామారెడ్డి జిల్లా కేంద్రంలో 13 మంది భగవద్గీత పరీక్షల్లో బంగారు పతకాలు సాధించడం దేశానికే గర్వకారణమని అన్నారు, ప్రతి పాఠశాలలో భగవద్గీత శ్లోకాలను విద్యార్థులకు నేర్పించే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరారు.సన్మాన గ్రహీతలు డాక్టర్ రాధా విజయలక్ష్మి దేవరకొండ, నంగునూరు సులోచన,లీలావతి రాజు,అందె శ్రీదేవి,పడిగల రమాదేవి,దువ్వల మమత, దువ్వల కుశాల్,యేల్లంకి పల్లవి, దోమకొండ ప్రేమలత,పార్శి విజయ్,లాబిశెట్టి పద్మ,బార్ల రాధ, బార్ల





ఆర్య లను పూలమాల శాలువా,ప్రశంస పురస్కారంతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన కొవూరి భూమేష్ రమ దంపతులకు ఐవిఎఫ్ తరపున అభినందనలు తెలియజేశారు .ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారి దొంతి సుధాకర్,కస్వ వెంకన్న లు మాట్లాడుతూ ఐవీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సామాజిక సేవతోనే మానవ జీవితానికి సార్ధకత చేకూరుతుందని భావనను సమాజానికి అందజేస్తున్నామని వైశ్యులకే కాకుండా సమాజంలో ఉన్న అన్ని వర్గాల అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ మహిళా విభాగం బుక్క రజని,చిలువేరి శ్రీదేవి,కస్వ లలిత,దొంతి అర్చన,శనిశెట్టి పద్మ శ్రీనివాస్,ఆధ్యాత్మిక విభాగం ఎల్లంకి సుదర్శన్,ఎర్రం విజయ్ కుమార్, నంగునూరి కాశీనాథం, యువజన విభాగం ఎర్రం ఈశ్వర్ ఐవిఎఫ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బడిఈడు పిల్లలందరూ బడిలో చేరాలి"ప్రభుత్వ బడిలోని నాణ్యమైన విద్య అందుతుంది"బడిబాటర్యాలీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 07**

మునగాల:మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో బడిబాట ర్యాలీ కార్యక్రమం ఓ ఆర్ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య. మునగాల మండలం పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలులో భాగంగా మంగళవారము నాడు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమమును నిర్వహించినారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్ బాబు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయటం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రభుత్వం పిల్లలకి అందిస్తున్న నాణ్యమైనవిద్య ,ఉచిత పాఠ్యపుస్తకములు, నోట్ బుక్స్ మధ్యాహ్న భోజనం, క్రీడా పరికరాలు, బోధనోపకరణముల ద్వారా నైపుణ్యమైన బోధన, తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని, మనబడి కల్పిస్తుందని, నైపుణ్యమైన ఉపాధ్యాయుల ద్వారా బోధన కొనసాగుతుందని, ఇంగ్లీష్ మీడియం కు ప్రాధాన్యత కల్పిస్తున్నామని, బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యనభ్యసించడం వలన ఉన్నత విద్యావంతులుగా, శాస్త్రవేత్తలుగా సంఘసంస్కర్తలుగా, రాజకీయ నాయకులుగా, సంపూర్ణ మూర్తిమత్వం కలిగిన పౌరులుగా తయారవుతారని, ఎదుగుతారని, బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై, ప్రజాప్రతినిధులకు యువజనులకు, మహిళా సంఘాల ప్రతినిధులకు, అధికారులకు, ఉపాధ్యాయులకు, ప్రతి ఒక్కరిపై ఉందని, వచ్చే విద్యా సంవత్సరానికల్లా మన ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకుందామని, విద్యార్థుల నమోదును పెంచుతామని బడి ఈడు పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దామని, ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంఎం. సతీష్ కుమార్ డి. విజయ విద్యార్థులు పాల్గొన్నారు.





# పిడమర్తి బాబురావుకు దళిత రత్న పురస్కారం.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 07**

మునగాల:కోదాడ పట్టణానికి చెందిన పిడమర్తి బాబురావు దళితరత్న పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాల్లో ఎంఆర్పిఎస్ నాయకులు పిడమర్తి బాబురావు మాదిగకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ మాదిగ చేతుల మీదుగా ఆయన ఈ దళిత రత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మేడి పాపన్న, చింతాబాబు మాదిగల ఆధ్వర్యంలో సాగిన మలిదశ ఉద్యమంలో బాబురావు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. కాగా తనకు ఈ పురస్కారం లభించేందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాల్లేటి లక్ష్మణ్ మాదిగ, బచ్చలకూరి నాగరాజు మాదిగ లతో పాటు రాష్ట్ర, జిల్లా, కోదాడ ఎమ్మార్పిఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# యువతకు శుభవార్త: అప్రెంటిస్‌షిప్‌తో శిక్షణ, స్టైపెండ్ అవకాశాలు

## ఎల్కతుర్తి మండల ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎల్కతుర్తి మండల ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ తీసుకుంటున్న చొరవ ప్రశంసనీయం యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం కింద అప్రెంటిస్‌షిప్ అవకాశాలపై ప్రత్యేక చొరవ తీసుకుని యువతి యువకులకు మార్గదర్శకత్వం అందిస్తున్నారు అప్రెంటిస్‌షిప్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ఆయన ముందుండి నడిపిస్తున్న విధానం ఆదర్శప్రాయంగా నిలుస్తోంది 10వ తరగతి, 12వ తరగతి, ఐటీఐ మరియు డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతి యువకులు తమ అర్హతలకు అనుగుణంగా ఈ కార్యక్రమంలో పాల్గొని భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని సూచించారు ట్రేడ్ ఆధారంగా 6 నెలల నుంచి 3 సంవత్సరాల వరకు శిక్షణ అందించబడుతుందని శిక్షణ కాలంలో నెలకు రూ.6,000 నుండి రూ.9,000 వరకు స్టైపెండ్ ఇవ్వబడుతుందని తెలిపారు సిద్ధాంతంతో పాటు ప్రాయోగిక అనుభవం కల్పించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు విలేకరుల సమావేశంలో ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ "మండలంలోని ప్రతి యువకుడు, యువతి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటే నిరుద్యోగ సమస్యను అధిగమించవచ్చు" అని స్పష్టం చేశారు అభ్యర్థులు అప్రెంటిస్‌షిప్ పోర్టల్‌లో నమోదు చేసుకుని దరఖాస్తు చేసుకోవాలి మరిన్ని వివరాలకు 9441903435 నంబర్‌ను సంప్రదించవచ్చు అలాగే జిల్లా స్థాయిలో కూడా సహాయ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు అవసరమైతే మండల స్థాయిలో పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు యువత అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న కట్టుబాటు స్థానిక ప్రజల్లో విశేషంగా ప్రశంసలు అందుకుంటోంది యువత భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ వంటి అధికారులు ఉండటం మండలానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు

# గుమ్మడి ఫౌండేషన్ (సౌరిష్ హోం) బాలుర అనాధ ఆశమం

కోటగిరి, ఏప్రిల్ 7, నీలగిరి వార్త ప్రతినిధి.

కోటగిరి మండలంలోని ఎ క్లాస్ పూర్ క్యాంప్ గ్రామంలో గుమ్మడి ఫౌండేషన్ సౌరిష్ హోం ఆధ్వర్యంలో బాలుర అనాధ ఆశ్రమం నిర్మించడం జరిగింది. ఈ ఆశ్రమంలో ఉండడానికి తల్లి తండ్రి లేనటువంటి పిల్లలను, ఆర్థికంగా వెనుకబడిన, నిరుపేద రైతు కుటుంబానికి చెందిన పిల్లలు ఉన్న వారి పిల్లలను ఆశ్రమంలో వసతి కల్పించబడును. ఓన్లీ బాలురకు మాత్రమే వసతి గలదు. ఆరు సంవత్సరాలు నుంచి 18 సంవత్సరాలు లోపల ఉన్నటువంటి బాయ్స్ ని తీసుకోబడును. పిల్లలు ఎవరైనా తెలిసి ఉంటే ఆశ్రమానికి వచ్చి నేరుగా కలవాల్సిందని ఆశ్రమ యజమానుల తెలిపారు.




# అకాల వర్షాలకు బోధన్ మండలంలోని పలు గ్రామాల్లో తీవ్ర పంట నష్టం జరిగింది పంటలను పరిశీలించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్.

బోధన్, ఏప్రిల్ 7, నీలగిరి వార్త ప్రతినిధి.

సాలూర మండలంలోని హున్స, మందర్న, ఖాజాపూర్ గ్రామాలలో ఇటీవల కురిసిన అధిక వడగళ్ల వాన కారణంగా రైతుల పంటలకు తీవ్ర నష్టం సంభవించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నష్టపోయిన పంటలను ప్రత్యక్షంగా పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అకాల వడగళ్ల వానతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలని, పంట నష్టాన్ని అంచనా వేసి సరైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రకృతి విపత్తుల నుండి రైతులను రక్షించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, రైతులకు న్యాయం జరిగే వరకు పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారుపసల భీమా యోజన దేశంలోని అనేక రాష్ట్రాల్లో అమలవుతూ రైతులకు ఆర్థిక రక్షణను కల్పిస్తోంది. ఇదే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వము కూడా ఈ పథకాన్ని అమలు చేసి ఉంటే, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయే రైతులకు ఎంతో ఉపయోగపడేది రైతు బిడ్డ గా చెప్పుకునే రేవంత్ రెడ్డి గారు రైతుల కోసం చేసింది ఎం లేదు రైతు బంధు ఇవ్వకపోవడం బాధాకరం. రైతుల సంక్షేమం కోసం మాటలకే పరిమితం కాకుండా, ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, వివిధ మండలాల అధ్యక్షులు గంగాధర్, ఇంద్రకరణ్, సీనియర్ నాయకులు ఇర్వంత్ రావు పటేల్, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.





# ఫీజుల రియంబర్స్మెంట్ పథకం రద్దుకు కుట్ర

నీల నాగరాజు

బీసీ విద్యార్థి సంఘం

జిల్లా అధ్యక్షులు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలు పూర్తిగా విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాల యజమాన్యలు కోర్టుకు వెళ్లారు.ప్రభుత్వం ఫీజులు ఇవ్వకపోతే కాలేజీ యజమాన్యాలువిద్యార్థుల నుండే ఫీజులు వసూలు చేసుకోవచ్చు అని హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది.పేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేని ఆర్థిక స్థోమత లేనందునే ఫీజుల రియంబర్స్మెంట్ పథకం తీసుకరావడం జరిగింది.కానీ హైకోర్టు తీర్పుతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు గుదిబండగా మారనున్నాయి.

ఫీజులు రియంబర్స్మెంట్ నిదులు విడుదలపై సీఎం తక్షణమే స్పందించాలి.ఫీజులు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకపోతే బీసీ మంత్రులు రాజీనామా చేయాలి.పీజుల స్కీమ్ ను రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూలడం ఖాయం. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ విద్యార్థుల ఉన్నత చదువుకు భరోసా కల్పించడానికి 2008 లో గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో పోరాడి,ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని సాధించుకున్న మని,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు సంపాదించుకున్న ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల విషయంలో గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే తెలంగాణ రాష్ట్రంలోనే తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే సీటు నుండి మొదలుకొని సీఎం సీటు వరకు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఏలుతున్నారని, బీసీలకు కనీసం చదువుకోడానికి కూడా అవకాశం కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారనీ, వేలాదిమంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఉన్నత విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, ఇంకొక వైపు ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందన్నారు, ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు ఇటీవల హైకోర్టును ఆశ్రయించడంతో నిన్న హైకోర్టు విచారించి ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయకపోతే విద్యార్థుల నుండే అడ్మిషన్ల సమయంలో



కాలేజీలు ఫీజులు వసూలు చేసుకోవచ్చని, ప్రభుత్వం నిధులు విడుదల చేసిన తర్వాత విద్యార్థులకు ఆ పీజు డబ్బులు తిరిగి విద్యార్థుల కు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందన్నారు, ఈ తీర్పు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు గుదిబండలా మారుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బీసీలను తీవ్ర గందరగోళంలోకి నెట్టివేసిందని, రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్పందించి ఫీజుల రియంబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వ వైఖరి నీ స్పష్టంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇంత అన్యాయం తల పెడుతున్న మౌనంగా చూస్తూ కూర్చున్న బీసీ మంత్రులు తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల ప్రయోజనాలకు పాటుపడని పదవులు ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీసీ బిడ్డలుగా రాజీనామా చేసి ఫీజులు ఇవ్వకుండా, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలపై నిర్లక్ష్యం వహిస్తున్న అగ్రకుల కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగబడాలని అన్నారు.హైకోర్టు తీర్పు దరిమిల ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని రక్షించుకోవడం కోసం బీసీ సమాజం పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజేందర్,ప్రశాంత్, సాత్విక్,హరికృష్ణ,గణేష్,రాము,వినయ్,కృష్ణ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

పక్కదారి పట్టించే వారి పై

కఠిన చర్యలు

తీసుకుంటాం

ప్రభుత్వ విప్, వేములవాడ

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

హాజరైన కలెక్టర్ గరిమ

అగ్రవాల్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు ఉచితంగా కోడెల పంపిణీరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల కోడెలను అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, కోడెలను సంరక్షించి.. సాగు పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు మంగళవారం కోడెల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.ప్రభుత్వ విప్, కలెక్టర్ కు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను అధికారులు తని చేస్తుండగా, ప్రభుత్వ విప్, కలెక్టర్ పరిశీలించి.. రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి కోడెను కట్టే సంస్కృతి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ పరిధిలో అధునాతన సౌకర్యాలతో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రూ.150 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కోడెలను రైతులు సంరక్షించాలని సూచించారు.అర్హులైన రైతులకు మాత్రమే పంపిణీకలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు ఆన్లైన్ లో దరఖాస్తులను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీ చేసిన తర్వాత రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాలకు చెందిన 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు అర్హులైన రైతులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అర్హులైన రైతులకు కోడెల పంపిణీ నిరంతరం చేస్తామని తెలిపారు.కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం











చేశారు4కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. వాటిని ఎల్లప్పుడూ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. గోశాలలో కోడెల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని, గడ్డి, నీరు, అందిస్తున్నామని, దాదాపు 8 కూలర్లు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. అలాగే జిల్లా పశు వైద్యాధికారి, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రొండి రాజు, వైస్ ఛైర్మన్ రాకేష్, ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రధాన కార్యదర్శిగా ఉల్లెందుల మల్లేశంరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన నూతన కార్యవర్గం ఎన్నికల పోలింగులో రాపెల్లి శ్రీనివాస్ 16 ఓట్ల తేడాతో అమరగొండ కిషన్ పై ఘన విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా ఉల్లెందుల మల్లేశం ఆరు ఓట్ల తేడాతో కలీం పాషాపై గెలుపొందారు. కోశాధికారిగా గడీల ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా మదాం బాబు గెలుపొందారు. ఇదిలా ఉండగా, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడుగా కంకణాల సాయి శరత్ బాబు, కార్యవర్గ సభ్యులుగా కొక్కుల శ్రీనివాస్, ఎనగందుల నగేష్, ఖాజా నయీముద్దీన్, గొంగళ్ళ రవికుమార్, తూపుకారి శ్రీనివాస్, పోకల ఆంజనేయులు, సయ్యద్ హబీబ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గెలుపొందారని ఎన్నికల అధికారి రేగుల దేవేందర్, సహాయ అధికారి పారువెల్ల శ్రీనివాస్ ప్రకటించారు





Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# గ్యాస్ బండల కోసం నీరిక్షణ.!





## పోలీసుల పహారా నడుమ పంపిణీ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో గ్యాస్ బండలు పంపిణీ పక్రియ రోజు రోజుకు ఉద్రిక్తతంగా మారుతుంది. చివరకు పోలీసుల పహారా నడుము గ్యాస్ బండలు పంపిణీ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో గ్యాస్ బండలను మంగళవారం పంపిణీ ప్రక్రియ ను చేపట్టారు. కాగా ఏజెన్సీ వారికి కేవలం 60 బండలు మాత్రమే వచ్చాయి. బుకింగ్ చేసుకున్న వారు దాదాపు 300 మంది వినియోగదారులు లేరుకున్నారు. పంపిణీ ప్రక్రియ కు ఇబ్బందిగా మారటంతో వినియోగదారులు ఎలద తీవ్రతకు తట్టుకోలేక అగ్రహం వ్యక్తం చేశాడు. ఒక్కసారగా ఏజెన్సీ కార్యాలయం లోకి లోరబణవటంతో ఉద్రిక్తతంగా మారింది. ఆరుపులు, కేకలు, తోపులాట మధ్య గందరగోళంగా మారింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని వినియోగదారులను బయటకు పంపించారు.రోజుల తరబడి గ్యాస్ బండల కోసం వస్తున్నామని ఇంకెన్నాళ్లు తిరగాలని నిర్వాహకులు, పోలీసుల తో వాగ్వివాదం కు దిగారు. పోలీసులు 60 బండలకు సంబంధించిన గ్యాస్ పుస్తకాలను తీసుకుని ఒక్కోక్కరిని పేర్లు పిలిచి వీరు మాత్రమే ఇక్కడ ఉండాలని.. మిగతా వారు అంతా వెళ్లాలని ఆదేశించారు. దీంతో వినియోగదారులు తాము ఇంకా ఎంత కాలం తిరగాలని వాదనకు దిగారు. ఏఎస్సై అతీఫ్ షరీఫ్ ఆందోళనకారులతో చర్చించి బుకింగ్ మేరకు సీరియల్ గా పంపిణీజరుగుతుందని.. ఎవరూ ఆందోళన చెందవద్దని నచ్చజెప్పారు. పోలీసుల. సహారా ఎడుమ గ్యాస్ బండలను పంపిణీ చేశారు. చాలా వరకు వినియోగదారులు అగ్రహం వ్యక్తం చేశారు. బుకింగ్ చేసుకున్న వారికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# రాష్ట్రంలో తొలిసారిగా ఉగాది-2026 డైరిని వరంగల్ శాఖ ప్రచురించడం అభినందనీయం.

## తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా శాఖ వారు ప్రప్రథమంగా రూపొందించిన 2026 ఉగాది డైరీని హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మీడీయా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ సమాజంలో నాల్గవ స్తంబంగా ఉన్న జర్నలిజం విలువలతో ముందుకు సాగాలంటె నిజాయితీగా పనిచేయాలని సూచించారు. అందుకోసం గత డెబ్బై సంవత్సరాలుగా టీయుడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ పనిచేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాల వారిగా సమగ్ర సమాచారాన్ని ఏకదాటికి తీసుకొచ్చే విధంగా యూనియమ్ తీసుకున్న డైరీ ఏర్పాటు నిర్ణయం స్వీకరించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుస్తూ జిల్లా డైరీనీ ఆవిష్కరణ చేయడంపై వరంగల్ జిల్లా శాఖను అభినందించారు ఆయన.అంతే కాకుండా రానున్న రోజుల్లో యూనియన్ ద్వారా జర్నలిస్టుల కష్టసుఖాల్లో జిల్లా నాయకులు పాలుపంచుకోవాలని సూచించారు. ఇదే విషయంపై భవిష్యత్తు కార్య చరణపై యూనియన్ సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డులతో పాటు ప్రతి సభ్యులకు పోలీస్ ల సమన్వయంతో వారి వాహనాల స్టిక్కర్లను అందింస్తామని యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీరాం రాందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు మిద్దెల రంగనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందులశ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం కీలకం.

## నగర మేయర్ గుండు సుధారాణి.

కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులతో దృశ్య మాధ్యమ సమీక్షా సమావేశం.

యూజీడీ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం అత్యంత కీలకమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.జర్మనీ దేశానికి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ సంస్థ ప్రతినిధులతో మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమీక్షా సమావేశంలో మేయర్, హన్మకొండ జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను అధికారులు దృశ్యరూప ప్రదర్శన ద్వారా కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులకు వివరించారు.మేయర్ మాట్లాడుతూ, వరంగల్ నగరం కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే చారిత్రక ప్రాధాన్యత కలిగిన నగరమని, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. నగరాన్ని శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దేందుకు ఆధునిక మౌలిక వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో వరంగల్ నగర అభివృద్ధికి అపారమైన నిధులు కేటాయిస్తూ, నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని మేయర్ పేర్కొన్నారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు స్ట్రామ్ వాటర్ డ్రైన్ ప్రాజెక్టులకు రూ. 5,725.40 కోట్ల నిధులు మంజూరు చేయడం ఆయన సంకల్పానికి నిదర్శమని తెలిపారు.యూజీడి ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తి అయి, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని మేయర్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు నగర పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయి సంస్థ అయిన కేఎఫ్‌డబ్ల్యూ సహకారంతో యూజీడి ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేయగలమని, వారి సాంకేతిక పరిజ్ఞానం మరియు అనుభవం నగరాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.హన్మకొండ జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, యూజీడి ప్రాజెక్టు విజయవంతమైన అమలుకు శాఖల మధ్య సమన్వయం కీలకమని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కేఎఫ్‌డబ్ల్యూ బృందం అందించిన సూచనలు ప్రాజెక్టు నాణ్యతను మరింత మెరుగుపరచడంలో సహాయపడతాయని పేర్కొన్నారు .కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులు మాట్లాడుతూ, యూజీడి ప్రాజెక్టుపై సమగ్రంగా వివరాలు అందించారని, రాబోయే రోజుల్లో మరిన్ని సాంకేతిక అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు అందిస్తామని తెలిపారు.అనంతరం కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధుల బృందాన్ని మేయర్ కలెక్టర్ లు శాలువాలు, పూల మొక్కలతో సత్కరించి నగర కీర్తిని చాటే కాకతీయ కళా తోరణాలతో కూడిన ప్రతిమలను బహుకరించారు. ఈ కార్యక్రమం లో కే ఎఫ్ డబ్ల్యూ ప్రతినిధులు పరిమల్, రుచి, నితిన్ తో పాటు ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య (అడ్మిన్) బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# బాలికల గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ వివరాలను తెలుసుకున్న.

40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బాలికలు వయసు పెరిగిన తర్వాత గర్భాశయ సంబంధిత క్యాన్సర్ కు గురికాకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో హెచ్ పి వి టీకాలు ఇవ్వడం జరుగుతుందని బాలికలు వేసుకోవడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు మంగళవారం రోజున ఎస్ ఆర్ ఆర్ తోట ప్రైమరీ హెల్త్ సెంటర్లో బాలికలకు డాక్టర్లు ప్రజూజ వ్యాక్సిన్ వేసే విధానాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి అడిగి తెలుసుకుని మాట్లాడారు నేటి ఎండాకాలంలో ఎవరైనా అనారోగ్యమునకు గురైన ఎండవేడిమికి తట్టుకోలేక వడదెబ్బ తిన్నవారు డాక్టర్లను సంప్రదించి వైద్యం పొందాలని కోరినారు ఎస్ ఆర్ ఆర్ తోట ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ అనిత మాట్లాడుతూ 14 సంవత్సరాలు వయసు నిండినప్రతి బాలికకు ప్రభుత్వం ఉచితంగా మన హెల్త్ సెంటర్ లో హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రతిరోజు వేయడం జరుగుతుందన్నారు టీకాలు వేసుకున్న ప్రతి బాలికకు సెల్ఫోన్లో వ్యాక్సిన్ వేసుకున్నట్టు మెసేజ్ వస్తుందన్నారు ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరినారు ఇట్టి వ్యాక్సిన్ కార్యక్రమంలో డాక్టర్ అనిత స్టాప్ మంజుల వాణి శ్వేత మౌనిక స్వరూప రమ లు ఉన్నారు.



# హెచ్ పి వి టీకా లు వేయిస్తున్న పల్లం పద్మ రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం 32 వ డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మక టీకా హెచ్ పి వి టీకాలుపంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పోరేటర్ పల్లం పద్మా రవి హాజరైనారు ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉన్న బాలికలకు ఈ టీకా ఎంతో అవసరమని గర్భ దాల్చినపుడు క్యాన్సర్ రాకుండా ఎంతో ఉపయోగపడుతుందని ఈ టీకాను ప్రతి బాలిక కు తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టి వేయించగలరని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత , మంజుల , వాణి , శ్వేతా, మౌనిక,స్వరూప, రామ. ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.



# దగా పడుతున్న అన్నదాత పండించిన ధాన్యం దళారుల పాలు

## పంటలు చేతికి వచ్చిన తెరుచుకొని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 7, నీలగిరి వార్త న్యూస్:**

అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా రైతులు పండించినటువంటి వరి ధాన్యం మొక్కజొన్నలు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించవలసి వస్తుంది రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని గ్రామానికి ఒక రేటు చొప్పున కొనుగోలు చేస్తూ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఇష్టానుసారంగా వారికి నచ్చిన ధరని నిర్ణయించుకొని కొనుగోలు చేస్తుండటం గమనార్హం, దాన్యం విక్రయించేటప్పుడు ఆనందంతో డబ్బులు చెల్లించేటప్పుడు బాధతో మీ ధాన్యం ఇంకా దిగుమతి అవలేదు దిగుమతులు లేట్ అవుతున్నాయి ఐదు రూపాయలు తగ్గించుకో పది రూపాయలు తగ్గిస్తున్నాం అంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.....





# ఆర్యవైశ్య నిరుపేద ఆడపిల్లలకు కళ్యాణమస్తు పథకం.

## వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాష్ రావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పట్టణ ఆర్యవైశ్య సంఘం సేవా దృక్పథంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "కళ్యాణమస్తు పథకం" ద్వారా వరంగల్ వైశ్య భవన్ కాంప్లెక్స్ లో వరంగల్ కాశీబుగ్గలో లో నివసిస్తున్న నిరుపేద ఆర్య వైశ్యులైన పద్మ శారద- వెంకటేశ్వర్లు దంపతులైన వారి కుమార్తె పద్మ శృతి ఆమె వివాహ సందర్భమున మంగళ సూత్రములు, మట్టెలు, రూ.3016 లు నగదు పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాశ్ రావు అందచేసినారు. ఈ సందర్భముగా ప్రకాష్ రావు మాట్లాడుతూ "కళ్యాణమస్తు పథకం" ద్వారా నగరంలోని నిరుపేద ఆర్య వైశ్యులు వారి కుమార్తెల వివాహ సందర్భమున ఎంతమందికైన ఈ ప్రయోజనం అందచేస్తామని గుండా ప్రకాశ్ రావు తెలియచేసినారు.ఈ కార్యక్రమంలో ఈసీ సభ్యులు పాలారపు కృష్ణమూర్తి, యిరుకుల్ల పాపారావు వెనిశెట్టి సదాకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఆర్యవైశ్య సంఘంలో నిర్వహించు ఇతర పలురకాల సంక్షేమ పథకాలను ఆర్య వైశ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్య వైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు గుండా ప్రకాశ్ రావు కోరారు.



# తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేసుకుందాం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగు ఈ నెల 18వ తేదీన వేదిక మర్రికృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ తార్నాక హైదరాబాద్ నందు శనివారం ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు రాష్ట్ర సదస్సు నిర్వహించబడును భోజన కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 2-00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తెలంగాణ రాష్ట్రంలోని33 జిల్లాలోని ఉద్యమకారులు కళాకారులు కవులు సాహితీవేత్తలు గాయకులు రచయితలు మహిళ ఉద్యమ కళాకారులందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాను అలాగే ఉప్పెనై ఎగిసిపడే సముద్రపు కెరటముల ఉద్యమ వీరుడా కళాకారుల వీరవంతల్లారా రా కదిలి రా మన హక్కుల కొరకై నినాదించుటకు పిలుస్తుంది తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం 33 జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు కోఆర్డినేటర్లు మండల అధ్యక్షులు గ్రామస్థాయి అధ్యక్షులు కన్వీనర్లు పూర్తి బాధ్యతలు తీసుకొని ఈనెల 18న దగా పడ్డ మన బ్రతుకుల కోసం దండు కట్టి కదలిరండి అని ఉద్యమ కారులు కళాకారులు రాష్ట్ర సదస్సులో పాల్గొనే విధంగా కృషి చేయగలరని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ కూలీల వద్దకు బడిబాట కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సనుగులలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాలు వినూత్న ప్రచారం

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల గ్రామంలో ముందస్తు బడిబాటలో భాగంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ పాలకవర్గము మరియు పుర ప్రముఖులు కలిసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం జరుగుతున్న సనుగుల అటవీ ప్రాంతమైన మైసమ్మ గుట్ట వద్దకు చేరి అక్కడి ఉపాధి హామీ కూలీలతో ప్రభుత్వ పాఠశాలల యొక్క పనితీరును అక్కడ పిల్లలను చదివించాల్సిన ఆవశ్యకతను గురించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల పని పట్ల నిబద్ధత మరియు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలోని ఉపాధ్యాయులు బోధిస్తున్న పద్ధతులు నేర్పిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలు సామాజిక సాంస్కృతిక అంశాల బోధన మరియు మధ్యాహ్న భోజనం మంచినీరు మొదలైనవి అందించే క్రమంలో పాఠశాల లో జరుగుతున్న వివిధ రకాల కార్యక్రమాల గురించి మైసమ్మ గుట్ట ప్రాంతంలో ఉపాధి హామీ నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీలకు వివరించి వారి పిల్లలను వారి మనుమలను మనుమరాలను సనుగుల ప్రాథమిక పాఠశాలలోనికి ఉన్నత పాఠశాలలోనికి చేర్పించాలని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రైవేట్ పాఠశాల కంటే మన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో మంచి నాణ్యమైన విద్యను ఆరోగ్యకరమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనము రాగునీరు మొదలైన అందిస్తున్నామని దాంతో విద్యార్థుల ఆల్రౌండ్ డెవలప్మెంట్ సర్వతో ముఖాభివృద్ధి చెంది మంచి పౌరులుగా తీర్చిదిద్దుతారని వారికి వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, మేకల పద్మ నాతరి నాగమణి కొరెపు శ్రీనివాస్ సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ ఉప సర్పంచ్ శనిగరం స్వామి ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కమలాకర్ సాయి కృష్ణ, రాజశేఖర్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు





# బార్యాభర్తల వివాదాల పరిష్కారం కోసం ఫ్యామిలీ కౌన్సెలింగ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రముఖ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్ పిలుపు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి నగర్, సిరిసిల్లలో "మైండ్ కేర్ అవగాహన కార్యక్రమం" ప్రముఖ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మానసిక ఆరోగ్యంపై కార్మికుల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ పున్నంచందర్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో మారుతున్న జీవన విధానం, ఉద్యోగ ఒత్తిడులు, ఆర్థిక సమస్యలు, సమయాభావం, డిజిటల్ ప్రభావం వంటి కారణాల వల్ల కుటుంబ సంబంధాలలో విభేదాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తే చిన్న చిన్న అపార్థాలు, ఇరువురి మధ్య అహం వల్ల పెద్ద సమస్యలుగా మారుతున్నాయని అన్నారు.మనస్సు విప్పి మాట్లాడుకుంటే విభేదాలు పోయి అన్యోన్యత పెరిగి కుటుంబ బంధాలు బలపడుతాయని తెలిపారు. కుటుంబ వివాదాల పరిష్కారం కోసం మైండ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కార్మికులకు వివరించారు.ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా భార్యాభర్తల మధ్యపరస్పర కమ్యూనికేషన్ మెరుగుపడుతుందనీ, భావోద్వేగ నియంత్రణ పెరిగికోపం, ఆవేశం తగ్గి సమస్యలను శాంతంగా పరిష్కరించే నైపుణ్యం అభివృద్ధి చెందుతుందనీ అన్నారుకుటుంబంలో ప్రేమ, గౌరవం, నమ్మకం పెరుగుతాయని తెలిపారు.ప్రస్తుతం చాలా కుటుంబాల్లో చిన్న చిన్న విషయాలకే పెద్ద గొడవలు జరుగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో మూడవ వ్యక్తి అయిన సైకాలజిస్ట్ మార్గదర్శకత్వం చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కుటుంబ సమస్యలను ఒంటరిగా భరించకుండా, నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని సూచించారు. మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతను వివరిస్తూ, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాలనీ అన్నారు. మానసిక ప్రశాంతత ఉంటేనే కుటుంబ జీవితం సుఖంగా ఉంటుందనీ తెలిపారు.కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. థ్రిఫ్ట్, నేతన్న బీమా పథకాల్లో ప్రతి కార్మికుడు చేరాలని కోరారు4ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత, బూర శ్రీమతి, కొండ ఉమ కార్మికులు పాల్గొన్నారు.





# ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుంది

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఇందిరమ్మ భీమా పథకం అమలుప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.. వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ పరిధిలో 40 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, పట్టణ అర్బన్ పరిధిలో 126 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అర్బన్ పరిధిలోని 13 లక్షల 60 వేల విలువ గల 43 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడాతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ఉన్నారని తెలిపారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14, 600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు...రాజన్న ఆలయం నుంచి తిప్పాపూర్ బస్సు స్టాండ్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు...ప్రజా ప్రభుత్వంలో గృహజ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన దగ్గర ఉంచుకొని విద్య విధానంలో పెను మార్పులు తీసుకువస్తున్నారు అన్నారు..మరి మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారూ... లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన సందర్భంలో వారు చెబుతున్న మాటలు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయి అన్నారు...పేద ప్రజల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు.. గతంలో ఇందిరాగాంధీ ప్రారంభించిన పథకాలు నేటికీ కొనసాగుతుంది అని తెలిపారు..పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల రూపంలో నెరవేరుతుందని తెలిపారు.. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం మతం ప్రాంతం చూడకుండా పార్టీలకతీతంగా నిజమైన అర్హులకు మంజూరు చేసినట్లు తెలిపారు.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాత్రమే 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు..రాష్ట్రంలో త్వరలో అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరణ , చదివే దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అ ం ద ్ జ ే య ్ ు న ు న ్ న ద ్ ని వివరించారు.వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి వేగంగా విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని విప్ తెలిపారు



# బోయినపల్లిలో విద్యుత్ శాఖ రైతు పొలం బాట అవగాహన సదస్సు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని రైతు పొలం బాట కార్యక్రమం లో భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలో లో బోయినపల్లి గ్రామంలో రైతుల పలు సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాము ఇందులో భాగంగా లూజ్ లైన్ , అదనపు ట్రాన్స్ఫార్మర్, డ్యామేజ్ అయిన పొల్లు పైన చర్యలు తీసుకొని పరిష్కరిస్తున్నామని తెలియజేస్తూ టీజీఎన్పిడిసి ఆదేశాల మేరకు యూనిఫాం సర్వీస్ లైన్ చార్జెస్ అమలులోకి తీస్కోచమని ప్రతి విద్యుత్ వినియోగ దారుడు మీసేవ లేదా టీజీఎన్పిడిసిఎల్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ యొక్క అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బోయినపల్లి సర్పంచ్ నల్ల మోహన్ సెస్ ఏఈ రైతులు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది



# కామారెడ్డిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆరోగ్య పూజ మరియు అన్నప్రసాద వితరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రమైన 'ఆరోగ్య పూజ' కార్యక్రమం నిర్వహించబడింది. సమస్త మానవాళి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు మరియు ఐశ్వర్యాల కోసం అమ్మ భగవాన్ వారి దివ్య ఆశీస్సులతో ఈ పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు.ఈ పుణ్య కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు 300 మందికి పైగా భక్తులు ఈ పూజలో పాల్గొని, భక్తి పారవశ్యంతో అమ్మ భగవాన్ వారి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులందరికీ రుచికరమైన అన్నప్రసాద వితరణ ఘనంగా జరిగింది.కార్యక్రమంలో ఎర్రం విజయ్ కుమార్ సేవా తత్పరతఈ పవిత్ర కార్యం విజయవంతంగా సాగడంలో ఎర్రం విజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. నిస్వార్థ సేవా భావంతో, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్నప్రసాద వితరణ ప్రక్రియను ఆయన పర్యవేక్షించిన తీరు ఎంతో అభినందనీయం. అమ్మ భగవాన్ వారి మార్గదర్శకత్వంలో, ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం విజయ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం.పూజలో పాల్గొన్న భక్తులందరికీ మరియు వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ వారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాము."లోక సమస్తా సుఖినో భవంతు"



# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సి ఎమ్ ఆర్ ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.సూరారం కాలనీ వాసులు, ఎస్. అన్నపూర్ణ గారికి రూ .45,000,గురుమూర్తి నగర్ వాసులు, మహమ్మద్ అజరుద్దీన్ గారికి రూ 50,000,లాల్ బహదూర్ నగర్ వాసులు ,గెహ్లావుట్ ఘనశ్యామ్ గారికి రూ. 60,000,సుభాష్ నగర్ వాసులు, కర్రోలు భారతి గారికి రూ. 60,000,వెంకటేశ్వర కాలనీ వాసులు, బొంతి కుమారి గారికి రూ 60,000,క్రిషి కాలనీ వాసులు, ముక్కర్ల హరీష్ గారికి రూ 37,500,షాపూర్ నగర్ వాసులు, గార్డస్ జ్యోతి గారికి రూ 60,000ల చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళల ఆత్మగౌరవం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## మున్సిపాలిటీలో అట్టహాసంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో కలిసి చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్,కోస్గి శ్రీనివాస్,సోమ్లా నాయక్,కమ్మరి జయమ్మ జనార్దన్ చారి,అనిత శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగన్,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, ఇందూరి శ్రీనివాస్,పీర్లగూడ మహేష్ గౌడ్,చిల్కామర్రి నరసింహ,రాజు,యువ నాయకుడు నవీన్ చారి,గోవింద్ నాయక్,అంజి నాయక్, మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్,నాయకులు ఆంజనేయులు గౌడ్,కొండారెడ్డి సుమన్,నరసింహ గౌడ్,అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల సేవలు అమోఘం

## జాతరలో భక్తులకు అంబలి అన్నదాన వితరణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**



పూర్వ విద్యార్థుల సేవలు అమోఘమని ట్యూషన్ టీచర్ రాజేశ్వర్ ఆచారి అన్నారు. ఇలాంటి మంచి పనులు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.తాము చదువుతున్న ఊరికి, ఊర్లో జరిగే జాతరకు వచ్చే భక్తులకు ఎండ వేడిమిని నుండి ఉపశమనం కల్పించడం కోసం అంబలి, అన్నదాన కార్యక్రమశీ నిర్వహించినట్లు 1996 - 97 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు బ్రహ్మశీ,నర్సింలు, సిద్దేశ్వర్, వీరేశం, కవిత, మమత లావణ్య ఉమారాణి లు తెలిపారు. మెదక్ జిల్లా అల్లదుర్గం మండల కేంద్రంలో ఎంతో పురాతనమైన మహిమ గల బేతాళ స్వామి జాతర ఎంతో ఘనంగా జరపడం ఆనవాయితీ గా వస్తుంది. జాతరకు చుట్టూ పక్కల గ్రామాలతో పాటు, సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, జహీరాబాద్, బీదర్ ఇంకా ఇతర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇక్కడ ఎడ్ల బండ్లు తీప్పడం బాగా ప్రాచుర్యం పొందింది. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు తమ వంతు సాయంగా ఈ అంబలి, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరవింద్, కరుణ, సిద్దమ్మ, నీరజ , లావణ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడిగా గోపాల్ మిశ్రా








## హర్షద్వానాలతో అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నికకు ఆమోదం

## అభినందనలు తెలిపిన మామిడి సోమయ్య

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 07:**

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షుడుగా ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సీనియర్ జర్నలిస్టు గోపాల్ మిశ్రా ఎన్నికయ్యారు.రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో గత సెప్టెంబర్ నెలలో ప్రారంభమైన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ సోమవారం న్యూఢిల్లీలో ముగిసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే, అనుబంధ సంఘాల ప్రతినిధుల ఓటింగ్ ద్వారా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరిగింది. ప్రధాన ఎన్నికల అధికారి(సీఆర్ఓ) సంతోష్ చతుర్వేది (ఉత్తర ప్రదేశ్), సహాయ ఎన్నికల అధికారులు (ఏసీఆర్ఓ) మామిడి సోమయ్య (తెలంగాణ), మరూఫ్ రజా (ఢిల్లీ)తదితరులు ఈ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నికను న్యూఢిల్లీలోని నిజాముద్దీన్, బి-35 లో ఉన్న జర్నలిస్ట్స్ యూనియన్ ఆఫ్ ఢిల్లీ (జేయూడీ) ప్రాంగణంలో జరిగిన ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రకటించారు. గత సంవత్సరం వరకు అధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ కే. విక్రమరావు మరణించడంతో ఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గోపాల్ మిశ్రా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్టులు రెండు వైపుల నుంచి ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు.ఒకవైపు ఆదాయ వనరుల పతనం వల్ల ఏర్పడిన ఆర్థిక సంక్షోభం, మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వాడకం పెరగడం వల్ల న్యూస్ రూమ్ ల పనితీరు గందరగోళంలో పడిందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టులు అకారణంగా తమ జీవనోపాధిని కోల్పోకుండా చూడటం మన మొదటి కర్తవ్యమని అన్నారు. డిజిటల్ శ్రమ వాస్తవికతను ప్రతిబింబించే వేతన రక్షణను సాధించడం మన రెండవ కర్తవ్యమని గోపాల్ మిశ్రా అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాబోయే రోజుల్లో పోరాటం చేస్తామని అన్నారు. ఏఐఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా హాజరై, స్వర్గీయ డాక్టర్ విక్రమ్ రావును జర్నలిస్టుల శ్రేయస్సు కోసం అందించిన సేవలను కొనియాడారు.ఐఎఫ్‌డబ్ల్యూజే అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు గోపాల్ మిశ్రాను అభినందించారు. ఆయన తన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, డాక్టర్ కె. విక్రమ్ రావు చూపిన మార్గంలో నడవాలని కోరారు. నూతనంగా ఎన్నికైన ఐఎఫ్ డబ్ల్యూజే అధ్యక్షుడు గోపాల్‌మిశ్రా 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా' 'నేషనల్ హెరాల్డ్' పత్రికలలో సీనియర్ సంపాదకీయ పదవులను నిర్వహించారు. భారతదేశపు మొట్టమొదటి ఇంటర్నెట్ న్యూస్ పోర్టల్‌ను ప్రారంభించారు. మాజీ రాష్ట్రపతి వి.వి. గిరిచే గుర్తింపు పొందిన పయనీర్ ఎంప్లాయిస్ యూనియన్‌ను స్థాపించారు. రెండు రోజుల పాటు జరిగిన ఐఎఫ్‌డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సమావేశాల్లో సీనియర్ వర్కింగ్ కమిటీ సభ్యులు, జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేంద్ర సింగ్ రాథోడ్, కోశాధికారి రజత్ మిశ్రా, కార్యదర్శులు పి. ఆనందం, కె. విశ్వదేవరావు, రాష్ట్ర అధ్యక్షుడు సల్మాన్ ఖాన్ (మధ్యప్రదేశ్) తదితరులు,ఢిల్లీ జర్నలిస్ట్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుహసీబ్ సిద్ధిఖీ, దేవరాజ్ సింగ్ (ఉత్తరప్రద్దశ్), ప్రమోద్ దత్, సుధీర్ మధుకర్(బీహార్), సి. భూపతి(తమిళనాడు), భరత్ భూషణ్, దీపక్ కుమార్ (జార్ఖండ్), నమిత బోరా(అస్సాం), శాంత కుమారి, నారాయణ్ వైద్య(కర్ణాటక), ఓం ప్రకాష్ సింగ్, ముఖేష్ కుమార్ (మహారాష్ట్ర), బిజోయ్ పాల్ (త్రిపుర), అమిత్ రాయ్ (పశ్చిమ బెంగాల్), అరుణ్ శర్మ, ప్రయాగ్ పాండే (ఉత్తరాఖండ్), సీనియర్ పాత్రికేయులు ప్రేమ్ కాంత్ తివారీ, నితిన్ శ్రీవాత్సవ(ఉత్తరప్రదేశ్),వి. రవికుమార్ (టీడబ్ల్యూజేఎఫ్, హైదరాబాద్) తదితరులు కొత్త అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్యదినోత్సవ అవగాహన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ప్రపంచ ఆరోగ్య అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని తారానగర్ వీకర్ సెక్షన్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలనందు స్మిత దంత వైద్యశాల, చందానగర్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. స్మిత దంత వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి , డాక్టర్ స్వాతి, డాక్టర్ భువన దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, టూత్ పేస్టులు మరియు బ్రష్ లు అందరికి అందజేసి తదనంతరం వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉదయము మరియు రాత్రి నిద్ర పోయేముందు రెండుపూటలా తప్పనిసరిగా బ్రష్ చేసుకోవాలి" అని అన్నారు. మనం ఏదైనా ఆహారం తీసుకున్న వెంటనే నీటితో నోటిని బాగా పుక్కిలించి శుభ్రం చేసుకోవాలి. దంత సమస్యలు ఉన్న యెడల అశ్రద్ధ చేయకుండా దంత వైద్యుని సంప్రదించి వారి సూచనలు, సలహాలు పాటించి దంతాలను సంరక్షించుకోవాలి. లేనియెడల మనం తీసుకునే ఆహారాన్ని పూర్తిగా నమలలేక పోవడం వలన అజీర్తితో ఉదరకోశ వ్యాధులతో పాటు లివరు, కిడ్నీ, గుండెజబ్బులు రావడానికి కూడా అవకాశాలు ఉన్నాయి అని అన్నారు. కావున దంత సంరక్షణ పట్ల అశ్రద్ధ కూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆవిర్భావ దినోత్సవమం. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా డబ్ల్యు హెచ్ వో వారు అనేక అవేర్ నెస్ కార్యక్రమాలు ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తూ ఉంటారు. ఈ సంవత్సరం నినాదం 'ఆరోగ్యంకోసం విజ్ఞానంతో కలిసి నిలబడదాం ప్రజలలో ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగించడం, మంచి ఆహార అలవాట్లు, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించేలా చైతన్య పరచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఆరోగ్యహక్కు ప్రాథమిక మానవహక్కు. ప్రతి ఒక్కరికీ అవసరమైనప్పుడు ఆర్థికభారం లేకుండా ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉండాలి. ప్రపంచ జనాభాలో 30% మందికి ప్రాథమిక ఆరోగ్య చికిత్సలు అందుబాటులో లేవు. మానవుడు సంపూర్ణ ఆరోగ్య వంతునిగా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలుగుతాడు. మన ఆరోగ్యం మన చేతులలో ఉండాలంటే నిత్య వ్యాయామం 40 నిమిషాలు చేయాలి. మానసిక ప్రశాంతత కొరకు ధ్యానం చేయాలి. తాజా ఆకుకూరలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకోవాలి. తృణధాన్యాలు, పాలు, పాల ఉత్పత్తులు, చాపలు, గ్రుడ్లు వంటివి తీసుకోవడంతో పాటు మీరు తినే ఆహారంలో ఎక్కువగా పీచు పదార్థాలు కలిగిన ఆహారాన్నే తీసుకోవాలి అని చెప్పారు. భోజనము తీసుకోవడానికి సమయ పాలన పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. అందుకనే మన పూర్వీకులు ఆరోగ్యమే మహా భాగ్యము అని అన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, అధ్యాపకులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన తాత్కాలిక షాపులు,




## ఆక్రమణలను తొలగించిన అధికారులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**




ఈ రోజు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ మరియు షాపూర్ నగర్ ప్రాంతాలలో పాదచారులకు అసౌకర్యం కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన తాత్కాలిక షాపులు, బోర్డులు మరియు ఇతర ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ ప్రత్యేక డ్రైవ్‌ను చింతల్ సిఎంసీ అధికారులతో సమన్వయం చేసుకొని, పాదచారుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న ఆక్రమణలను తొలగించడం ద్వారా ఫుట్‌పాత్‌లను పాదచారుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, శ్రీమతి ఐ.లావణ్య , డిప్యూటీ కమీషనర్ చింతల్ సిఎంసీ , శ్రీమతి సుమిత్ర గారు, ఏసీపీ టౌన్ ప్లాన్నింగ్ , గాజులరామారం సిఎంసీ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# రాజధాని 'మావిగన్' అద్భుత ప్రణాళిక తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించిన 'మావిగన్' రాజధాని ప్రణాళిక అద్భుతమైనదని, కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి సంజీవిని లాంటిదని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు గోపాలపురం నియోజకవర్గ పరిశీలికులు తోట రామకృష్ణ అన్నారు. ఆయన మంగళవారం కొవ్వూరు నియోజకవర్గం పెద్దేవం స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలాగ జనాన్ని మభ్య పెట్టకుండా జగన్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడే నిజాయితీ ఉన్న నాయకుడు అన్నారు. ఆయన మాటల్ని చాలామంది , వెటకారం చేసి,వక్రీకరించినా భవిష్యత్తులో అవే వాస్తవాలుగా తేలిన సంఘటనలు చాలా ఉన్నాయి. కరోనా సమయంలో నాటి ముఖ్యమంత్రి జగన్ డోలో,పారాసెట్మాల్,టాబ్లెట్స్, శానిటైజ్ చేసుకుంటూ సామాజిక దూరం పాటించి, కరోనాతో సహజీవనం చేయడం తప్పదనిచెప్తే అందరూ ఎద్దేవా చేశారన్నారు. కరోనా ముదిరిన తర్వాత చివరికి జగన్ ఏదైతే చెప్పారో అదే పాటించాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆయన గొప్ప విజనరీ అని , వాలంటీర్లు, సచివాలయవ్యవస్థ, విలేజ్ క్లినిక్కులు, మొదలగు వాటి ద్వారా ప్రజలు ఇల్లు కదలకుండా జగన్ ఎలాంటి సేవలు అందించారో మనం కళ్లార చూసాము. ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా, నాడు– నేడు ద్వారా విద్యాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, నాలుగు పోర్టులు నిర్మించడం ద్వార ఆయనకు ఎంత దూరదృష్టి ఉందో తెలిసిందన్నారు,ఇప్పుడు జగన్ మావిగన్ అంటే చాలామంది అపహాస్యం చేస్తున్నారు. కాని అది బృహత్తర ప్రణాళిక. మచిలీపట్నం పోర్టును, రెండు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లను, జాతీయ రహదారిని కలుపుకుంటూ సకల సదుపాయాలతో వర్ధిల్లే రాజధాని ఇది. కేవలం 20 వేల కోట్లతో చాలా తక్కువ సమయంలో దీన్ని నిర్మించగలం. రాష్ట్రం విడిపోయిన తరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వటం ఈ రాష్ట్రానికి దురదృష్టకరమైన చారిత్రాత్మక తప్పిదం అయినది అన్నారు.2014లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలిసుంటే మన రాష్ట్రంలో ఇప్పటికే మంచి రాజధాని ఏర్పడి ఉండేది. ఆనాడు కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణ కమిటీ, మేధావుల సలహాలు పక్కనపెట్టి, రాష్ట్రంలోనే అద్భుతమైన పంట భూములను నాశనం చేసి, నిర్మాణాలకు అణువు గాని అమరావతి నీ స్వార్థ



ప్రయోజనాల కోసం రాజధానిగా ఎంపిక చేసి రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారన్నారు, ఇప్పటికైనా ఆలోచన చేసి బేషజాలకు పోకుండా తప్పును సరిదిద్దుకుని, ఇప్పటికే అన్ని సదుపాయాలు ఉండి తక్కువ ఖర్చుతో, సామాన్యుడు కూడా నివసించగలిగే జగన్ ఆలోచన అని తెలియజేశారు

# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, బొర్లం ుూఔ=జు×ూ బాలికల పాఠశాల నందు రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య అద్వర్యం లో జరగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మధుకర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. అలాగే వారు మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వైద్యుల సహకారంతో అవయవ దాన శిబిరం

**ఎమ్మిగనూరు,ఏప్రిల్ 7 నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు లో ఏఐవైఎఫ్ఆధ్వర్యంలో వైద్యుల సహకారంతో నిర్వహించబడిన అవయవ దాం అవగాహన శిబిరం ప్రజల్లో మానవతా విలువలను మేల్కొలిపే మహత్తర కార్యక్రమంగా నిలిచింది. సమాజంలో చైతన్యం కలిగించి, ప్రాణదానంపై శాస్త్రీయ అవగాహన పెంపొందించేందుకు ఈ శిబిరం గొప్ప వేదికగా మారింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జీ.సంతోష్ కుమార్ ఎం.యుగంధర్ మాట్లాడుతూ మనిషి జీవితానికి ఉన్న అత్యున్నత విలువ మరో మనిషి ప్రాణాన్ని కాపాడటం మనం ఈ లోకాన్ని విడిచిపోయిన తరువాత కూడా మరొకరి జీవితంలో వెలుగుగా నిలవగలిగితే, అదే నిజమైన మానవతా సేవ అదే అవయవ దానం దేశవ్యాప్తంగా వేలాది మంది గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు,కళ్ళు వంటి అవయవాల కోసం ఆసుపత్రుల్లో ప్రాణాల అంచులపై ఎదురుచూస్తున్నారు. ఒక వ్యక్తి స్వచ్ఛందంగా అవయవ దానం చేయాలని నిర్ణయించుకుంటే కనీసం ఎనిమిది మందికి పైగా కొత్త జీవితం లభిస్తుంది. కంటి దానం ద్వారా ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చు. మన ముగింపు మరొకరికి ఆరంభం కావచ్చు, ఇదే జీవన సత్యం అవయవ దానం పూర్తిగా చట్టబద్ధమైన ప్రక్రియ వైద్య నిపుణుల పర్యవేక్షణలో, మెదడు మరణం నిర్ధారణ అనంతరం కుటుంబ సభ్యుల సమ్మతితో అవయవ మార్పిడి జరుగుతుంది.దానం అనంతరం కూడా శరీరానికి పూర్తి గౌరవంతో అంత్యక్రియలు నిర్వహించవచ్చు. కాబట్టి అపోహలు, భయాలు, మూఢనమ్మకాలను పక్కనబెట్టి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు రావాలి.మన నిర్ణయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయాలి. సమాజంలో అవగాహన పెంచాలి. మానవతా భావాన్ని కార్యరూపంలో చూపాలి.పిలుపు ప్రతి యువకుడు, ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు అవయవ దానం పై అవగాహన కలిగి ఉండాలి. స్వచ్ఛందంగా అవయవ దానం అంగీకార పత్రం నింపాలి.సమాజానికి ఆదర్శంగా నిలవాలి.ఈ శిబిరంలో మొత్తం 103 మంది స్వచ్ఛందంగా అవయవ దానం నమోదు చేసుకున్నారు. ఇందులో జనరల్ హాస్పిటల్ సుపరిండెంట్ డాక్టర్



ఆది నాగేష్, డాక్టర్ మాలకొండయ్య ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ శిల్ప, డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ ఫయాజుద్దీన్, డాక్టర్ సేతురామ్, ఆర్సన్ సైన్స్ కాలేజ్ ప్రొఫెసర్ జనార్ధన్, లు పాల్గొని అవగాహన పెంచి అవయవ దానం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు మరియు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కే శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం, మల్లెల గ్రూప్ అధినేత ఆల్ఫ్రెడ్ రాజు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు ఉదయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య, ఎస్సీ ఎస్టి బిసి నాయకులు శేఖర్ నాయుడు, అవగాహన పెంచి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు పి వై ఎల్ నాయకులు చిన్ని ప్రసాద్ టిడిపి ఎనిమిదవ వార్డు యువజన నాయకుడు. ఏఐవైఎఫ్ నాయకులు చిన్న రాహుల్ తారక్ వినోద్ లు పాల్గొని పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. శిబిరం విజయవంతం కావడానికి వైద్యులు, ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమిష్టిగా కృషి చేశారు.

# భక్తుడి పోయిన బంగారు బ్రేస్‌లెట్‌ను నిజాయితీగా అప్పగించిన వ్యాపారి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఆలయ ఈఓ చేతుల మీదుగా భక్తుడికి అందజేత రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఒక ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది.నర్సంపేటకు చెందిన రంపిస ప్రణయ్ అనే భక్తుడు స్వామివారి దర్శనం అనంతరం ఆలయం బయటకు వెళు ండగా ఆయనకు చెందిన బంగారు బ్రేస్‌లెట్ ఆలయం ముందు భాగంలో పడిపోయింది. అక్కడ పెలాలు అమ్ముకునే ఇద్దరు వ్యక్తులు ఆ బ్రేస్‌లెట్ తమదేనని చెప్పుకుంటూ వాదనకు దిగారు.ఈ సమయంలో వేములవాడ గాంధీనగర్‌లో గత పది సంవత్సరాలుగా సోడా బండి వ్యాపారం చేస్తున్న కొంపల్లి రమేష్ ఆ బ్రేస్‌లెట్‌ను వారి దగ్గర నుండి తీసుకొని ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ హోంగార్డులకు అందజేశారు. అనంతరం హోంగార్డులు ఎస్పీ ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ ఆ విషయాన్ని ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకి తెలియజేశారు.భక్తుల ద్వారా సమాచారం అందడంతో ఆలయ అధికారులు వివరాలు సేకరించి, రసీదులు పరిశీలించి బ్రేస్‌లెట్ నిజమైన యజమాని అయిన రప్పిస ప్రణయ్‌కు ఆలయ ఈవో ఎస్. అంజనా రెడ్డి చేతుల మీదుగా తిరిగి అందజేశారు.నిజాయితీగా వ్యవహరించిన కొంపల్లి రమేష్‌ను ఆలయ ఈవో అభినందించి స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్, హోంగార్డులు సిబ్బందికి మరియు ఆలయ సిబ్బందికి కూడా ఈవో అభినందనలు తెలిపారు.అందజేసిన బంగారు బ్రేస్‌లెట్ బరువు సుమారు 8 గ్రాములు 130 మిల్లీ గ్రాములు ఉండగా, దాని విలువ సుమారు రూ.1.18 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.





# బీసీల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం వద్దు సంక్షేమం పట్ల చిత్త శుద్ధి చూపాలి లేకుంటే బీసీల పోరు బాట తప్పదు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఈ నెల 16 నుండి జరిగే పార్లమెంట్లో బీసీ బిల్లులు ఆమోదించాలి బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘంబీసీలు రాష్ట్ర జనాభాలో,దేశ జనాభాలో సగానికి పైగ ఉన్నప్పటికీ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బీసీల సంక్షేమం పట్ల పూర్తిగా నిర్లక్షం వహిస్తున్నారని, బీసీల హక్కుల పట్ల,ఆత్మ గౌరవం పట్ల ఎంతమాత్రం చిత్త శుద్ధి కనబరచడం లేదని,బీసీల సమస్యల పరిష్కారంలో సానుకూలంగా స్పందించడం లేదని,వివక్ష చూపుతున్నారని పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ తన ఆవేదనను వ్యక్త పరిచారు. జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించి బీసీ సంఖ్యను తేల్చాలి ! కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా డిజిటల్ విధానంతో 33 ప్రశ్నలతో కూడిన గెజిట్ ను విడుదల చేసిందని, ఈ నెల 26 న మన రాష్ట్రంలో జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, జనగణనకు సంబంధించిన 33 ప్రశ్నలతో బీసీ కుటుంబాలను లెక్కింపుకు సంబంధించిన కాలం లేకపోవడం బాధాకరమని,కోర్టులు రిజర్వేషన్లు ఇవ్వాలంటే ముందు కులాల జనాభా డేటా ఉండాలని స్పష్టంగా చెబుతున్నందున, ఇప్పటికైన 34 వ కాలంను బీసీల కొరకు ఏర్పాటు చేసి బీసీ కుటుంబాలను సైతం లెక్కించాలనీ కేంద్రాన్ని పొలాస నరేందర్ కోరారు.చట్ట సభల్లో బీసీ బిల్లు ఆమోదం తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన జరపాలి!ఈ నెల 16 నుండి మళ్లీ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి నియోజకవర్గాల పునర్విభజన మహిళలకు అతి త్వరలో చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం కల్పించబోతున్నందుకు బీసీ సాధికారిత సంఘం పక్షాన హర్షం ప్రకటిస్తామని,కేంద్రం మహిళలకు చట్ట సభల్లో కల్పించనున్న 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటాగా 16 న్నర శాతం రిజర్వేషన్లు కేటాయించాలని,రాష్ట్ర, దేశ మహిళా జనాభాలో బీసీ మహిళలు 50 శాతానికి పైగ ఉన్నందున బీసీ సబ్ కోటా అమలు చేయాలని నరేందర్ కేంద్రాన్ని కోరారు.16 నుండి జరిగే పార్లమెంటు సమావేశాల్లో బీసీ బిల్లుల ఆమోదం,కేంద్ర బీసీ మంత్రిత్వ శాఖకు ఆమోదం తెలుపాలి!రాష్ట్ర ప్రభుత్వం గత ఏడు మార్చి 17 న అసెంబ్లీలో స్థానిక ఎన్నికల్లో,విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బిల్ నెంబర్ 3 ,బిల్ నెంబర్ 4 లు పెండింగ్లో ఉన్నాయని,ఈ నెల 16 నుండి జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదం తెలుఎలని,అలాగే



దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సంక్షేమం కోసం కేంద్ర స్థాయిలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ నేత పొలాస నరేందర్ కోరారు.

# కామారెడ్డి జిల్లాలో గృహ జాబితా బ్లాకుల సృష్టిపై సమీక్ష సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి జిల్లా కలెక్టర్ గృహ జాబితా బ్లాకుల (ఎశీబంవ ాఅఱర్‌ఱఅస్త్ర దీశ్రీశీఎం – ఎూదీం) సృష్టి పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న హెచ్ఎల్ బి ల తయారీ పనుల ప్రగతిని సమగ్రంగా పరిశీలించారు.సమావేశంలో కలెక్టర్ సెన్సస్ క్లర్కులు సాంకేతిక సహాయకులకు కీలక సూచనలు చేశారు. గృహ జాబితా బ్లాకుల సృష్టిలో ఖచ్చితత్వం, సమగ్రత పాటించాలన్నారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు సమానంగా పని పంపిణీ జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనిలో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుమోహన్, డి.వి. రమణ , శివకుమార్ , స్టాటిస్టికల్ అధికారి, సెన్సస్ సూపరింటెండెంట్ అనిల్ పాల్గొన్నారు.





# జూలై నుండి ఒకే ప్రాంగణంలో ట్రామా కేర్, క్రిటికల్ కేర్, జనరల్ హాస్పిటల్, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి , మెడికల్ కళాశాల

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మరియు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ లు సమక్షంలో నేడు నిర్వహించిన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృశ్య, ఇతర సౌకర్యవంతమైన మౌలిక సదుపాలయాల కల్పన కొరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిలో నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాల భవనంలో ఒకే ప్రాంగణంలో ట్రామా కేర్ సెంటర్, క్రిటికల్ కేర్ సెంటర్, జనరల్ హాస్పిటల్, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి , మెడికల్ కళాశాల లను అందుబాటులోనికి తీసుకురావాలని నిర్ణయించడం జరిగింది. కలెక్టర్ చైర్మెన్ గా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ. నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేసి జలై నుండి ఆగస్టు లోగా అన్ని విభాగాలు నూతన ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకు రావాలని నిర్ణయించారు.



